


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 21 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 365 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాష్ట్రానికి ఎల్లో అలర్ట్





# రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

### హాజరైన సీఎం రేవంత్, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, సీఎస్, మంత్రులు

హైదరాబాద్:
తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. అనంతరం గవర్నర్‌తో సీఎం రేవంత్ ఏకాంతంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక తదితర అంశాలపై సీఎం ఆయనకు వివరించినట్టు సమాచారం. రాష్ట్రానికి మూడో గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ వ్యవహరించనున్నారు. వివరాలు 2లో



## టికెట్ల కోసం హస్తినలో పైరవీలు..

### రాజధానిలో మకాం వేసిన ఆశావహులు

న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ల కోసం తెలంగాణ కాంగ్రెస్ ఆశావహులు హస్తినబాట పట్టారు. అధిష్టానం పెద్దలను కలిసి ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు పడుతున్నారు. తమకు టికెట్ కేటాయించాలంటూ బయోడేటాలు పట్టుకుని కొందరు తిరుగుతుంటే, తమ పేరు ఢిల్లీ స్థాయిలో పరిశీలనలో ఉందని, మూడు పేర్లలో తనది ఒకటి అని కొందరు ప్రచారం చేసుకుంటున్నారు. 2లో



## వైసీపీ.. వలంటీర్!

కార్యకర్తలను మించి వలంటీర్ల బరితెగింపు

మంత్రి సురేశ్, చెవిరెడ్డితో చెట్టపట్టాల్.. పుట్టపర్తిలో కార్యకర్తల్లా చిందులు

అనిల్‌కుమార్‌కు జైకొట్టి కరపత్రాల పంపిణీ.. సోషల్‌మీడియాలో వైరల్

గుంటూరు జిల్లాలో 45 మంది తొలగింపు.. చిలకలూరిపేటలో వీఆర్‌ఏపై వేటు

ఎన్నికల కోడ్ అడ్డుగా ఉన్నా వలంటీర్లు హద్దుమీరుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థుల ప్రచారంలో అత్యుత్సాహం చూపుతున్నారు. బుధవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మంత్రి సురేశ్, వైసీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో వలంటీర్లు పొన్నూరి సురేశ్, సిరిమల్లె మణికంఠ, దేపూరి శివయ్య, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ కామినేని కొండలరావు... పాల్గొన్నారు. 2లో



## డెడ్ స్టోరేజీకి కడెం ప్రాజెక్టు

ెడు రైతులకు
రప్రదాయని..నేడు
రందించలేని దుస్థితి..
డెడ్ స్టోరేజీకి చేరిన కడెం
ాజెక్టు
చివరికి క్రాప్ హాలిడే
కటించిన అధికారులు..!
ప్రాజెక్టులో ప్రస్తుతం
96టీఎంసీలే నీటి నిల్వ
భారీ వరదలు వచ్చినా
ు నిల్వని పరిస్థితి
సాగులోకి రాని
ంటలు..బీళ్లుగా మారిన
ాలాలు
బీజేపీ ఎంపీ గెలిచినా
ాజెక్టు అభివృద్ధికి
ఫలివ్వని కేంద్రం

ఆదిలాబాద్


రైతులకు వరప్రదాయనిగా ఉన్న కడెం ప్రాజెక్టు.. నేడు రైతులకు నీరందించలేని దుస్థితికి చేరింది. ప్రతి ఏటా రెండు పంటలకు సరిపడా నీరందిస్తూ.. కర్షకులకు తోడుగా నిలిచే ఈ ప్రాజెక్టు దయనీయ స్థితికి చేరింది. దీనకంతటికీ పాలకులు.. ధికారుల నిర్లక్ష్యమే కారణం. 2లో



## 25వ గ్రంథాలయ ప్రారంభోత్సవానికి వస్తా..

### ఆకర్షణకు ప్రధాని ఆశీస్సులు

సనత్‌నగర్, మార్చి 20 :
తాను సేకరించిన పుస్తకాలతో ఈ ఏడాది చివరికి మొత్తం 25 గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానంటున్న సనత్‌నగర్ విద్యార్థిని ఆకర్షణ సతీషను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. బేగంపేట హెచ్‌పీఎసలో 8వ తరగతి చదువుతున్న ఆకర్షణ సతీష్ తాను సేకరించిన 7 వేల పుస్తకాలతో పలు ప్రాంతాల్లో ఇప్పటికే 10 గ్రంథాలయాలను నెలకొల్పింది. వివరాలు 2లో



## మలి జాబితాపై ఉత్కంఠ!

ఇంకా విడుదల కాని కాంగ్రెస్ 'లోక్‌సభ' రెండో లిస్ట్

పెండింగ్‌లో ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, భువనగిరి, హైదరాబాద్

నేడు సీఈసీలో తెలంగాణపై లేని చర్చ.. ఇతర రాష్ట్రాల జాబితాతో కలిసి ప్రకటించే చాన్స్

కారు దిగిన నేతలకు కాంగ్రెస్‌లో సీట్లు!

హైదరాబాద్, మార్చి 20 : లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల మలి జాబితాపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సామాజిక సమతుల్యత, ఆర్థిక పరిస్థితి, నేతలకు ఇచ్చిన హామీలు, సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థుల ఎంపికపై ఏఐసీసీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) ఈ నెల 19న సుదీర్ఘంగా చర్చించినా.. ఆరేడు సీట్లపై ఇంకా స్పష్టత రానట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, భువనగిరి, హైదరాబాద్ సీట్లలో అభ్యర్థుల ఎంపిక పెండింగ్‌లో పడినట్లు చెబుతున్నారు. వివరాలు 2లో

# టికెట్ల కోసం హస్తినలో పైరవీలు..

## రాజధానిలో మకాం వేసిన ఆశావహులు

న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ల కోసం తెలంగాణ కాంగ్రెస్ ఆశావహులు హస్తినబాట పట్టారు. అధిష్టానం పెద్దలను కలిసి ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు పడుతున్నారు. తమకు టికెట్ కేటాయించాలంటూ బయోడేటాలు పట్టుకుని కొందరు తిరుగుతుంటే, తమ పేరు ఢిల్లీ స్థాయిలో పరిశీలనలో ఉందని, మూడు పేర్లలో తనది ఒకటి అని కొందరు ప్రచారం చేసుకుంటున్నారు.

వివిధ రాష్ట్రాల్లో అభ్యర్థులను ఖరారు చేసేందుకు మంగళ, బుధ వారాల్లో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ వరుసగా భేటీలు జరుపుతున్న వేళ, ఆశావహులు టికెట్ దక్కించుకోవడం కోసం అష్టకష్టాలు పడుతున్నారు. అయితే గతంలో మాదిరిగా ఢిల్లీ స్థాయిలో పైరవీలను పార్టీ అధిష్టానం ప్రోత్సహించడం లేదు. శాస్త్రీయంగా నిర్వహించిన సర్వేలు, రాష్ట్ర నాయకత్వం సిఫార్సులు, అభ్యర్థుల బలాబలాలు, సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుని గెలుపే పరమావధిగా బలమైన అభ్యర్థులను బరిలోకి దించేందుకు అధిష్టానం కసరత్తు చేస్తోంది.

ఈ క్రమంలో కొన్ని నియోజకవర్గాలపై ఫ్లాష్ సర్వే నిర్వహించిన అధిష్టానం, ఆ సర్వే ఫలితాల ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేయాలని చూస్తోంది. కాంగ్రెస్ విడుదల చేసిన తొలి జాబితాలో తెలంగాణలోని 4 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. మిగతా 13 స్థానాల విషయంలో రాష్ట్ర నాయకత్వం తీవ్ర కసరత్తు చేసింది.

%మంగళవారం రాత్రి జరిగిన కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో 5-6 స్థానాలపై రాష్ట్ర, జాతీయ నాయకత్వాల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని, మిగతా స్థానాలపై మరో దఫా జరిగే సమావేశంలో ఖరారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో వివిధ నియోజకవర్గాల నుంచి టికెట్లు ఆశిస్తున్న ఆశావహులు ఢిల్లీలో మకాం వేసి అధిష్టానం పెద్దలను కలిసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

### ఢిల్లీలో సికింద్రాబాద్ ఆశావహులు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న సికింద్రాబాద్ నియోజకవర్గం ఢిల్లీలో హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన బొంతు రామ్మోహన్, దానం నాగేందర్ మధ్య గట్టి పోటీ నెలకొనగా, పార్టీలో మొదటి నుంచి మరికొందరు నేతలు ఢిల్లీ చేరుకుని వలస నేతలకు టికెట్లు ఇవ్వొద్దని అధిష్టానాన్ని కోరుతున్నారు. తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులుగా ఉన్న ఎం. వినోద్ రెడ్డి, ఆడిటర్ బోనుమల్ల వేణుగోపాల స్వామి, విద్యాసంస్థల అధినేత్రి విద్యా స్రవంతి తదితరులు కూడా టికెట్లు ఆశిస్తున్న విషయం తెలిసిందే.

వీరిలో వేణుగోపాల స్వామి కొద్ది రోజుల క్రితం ఢిల్లీలో అధిష్టానం పెద్దల చుట్టూ తిరిగి ప్రయత్నాలు చేసుకోగా.. తాజాగా వినోద్ రెడ్డి, బొంతు రామ్మోహన్ ఢిల్లీలో మకాం పెట్టారు. పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న తనకే టికెట్ ఇవ్వాలని వినోద్ రెడ్డి కోరుతుండగా.. సామాజిక సమీకరణాల ప్రకారం తనకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని బొంతు రామ్మోహన్ చెబుతున్నారు.

అధిష్టానం సైతం బొంతు రామ్మోహన్ అభ్యర్థిత్వానికే తొలుత మొగ్గుచూపింది. మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందిన బొంతు రామ్మోహన్ భార్య యాదవ సామాజికవర్గానికి చెందినవారు కావడంతో.. బీసీల్లో అధిక సంఖ్యలో ఉన్న ఈ రెండు వర్గాల ఓట్లను ఆకట్టుకోవచ్చని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. అయితే బొంతు అభ్యర్థిత్వంపై పార్టీలో



మొదటి నుంచి ఉన్న అంజన్ కుమార్ యాదవ్ కుటుంబం, అనుచరుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైనట్టు తెలిసింది.

బొంతు రామ్మోహన్ గెలుపొందితే మరో 2 దశాబ్దాల పాటు సికింద్రాబాద్‌లో పాతుకుపోతారన్న అభిప్రాయంతో అంజన్ కుటుంబం తనను వ్యతిరేకిస్తోందని బొంతు భావిస్తున్నారు. ఇదే సమయంలో మున్నూరు కాపు వర్గానికే చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ గూటికి తిరిగి రావడంతో ఆయన్ను కూడా అధిష్టానం పరిశీలిస్తోంది. నగరంలో గతంలో బలమైన కాంగ్రెస్ నేతల్లో ఒకరిగా ఉన్న దానం నాగేందర్ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డికి గట్టి పోటీ ఇవ్వడమే కాదు, ఓడించే సత్తా కూడా ఉందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది.

ఒకవేళ ఓడిపోయినా ఆయనకు మంత్రి పదవి ఇస్తామని భరోసా ఇచ్చి లోక్‌సభ ఎన్నికల బరిలో దింపేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో బొంతు రామ్మోహన్ ఢిల్లీ చేరుకుని అధిష్టానం పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. అంతిమంగా ఇద్దరిలో అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) కూడా గత కొన్నాళ్లుగా ఢిల్లీలోనే మకాం వేశారు. దేశంలో ఎక్కడికైనా సరే రైల్లో మాత్రమే ప్రయాణించే జగ్గారెడ్డి, 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ముగింపు సమావేశం కోసం ముంబై వెళ్లి, రాహుల్ గాంధీతో కరచాలనం చేశారు.

మళ్లీ అక్కణ్నుంచి తిరిగి ఢిల్లీ చేరుకున్న జగ్గా రెడ్డి అధిష్టానం పెద్దలతో మంతనాలు సాగిస్తున్నట్టు తెలిసింది. అయితే పైకి మాత్రం తాను ఏ సీటూ కోరుకోవడం లేదని, తన కుటుంబం నుంచి కూడా ఎవరికీ టికెట్ అవసరం లేదని చెబుతున్నారు. ఇదిలా ఉంటే మెదక్ స్థానం కోసం ఆయన ప్రయత్నాలు సాగిస్తున్న సోషల్ మీడియాలో మాత్రం వార్తలు గుప్పుమంటున్నాయి.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినవారికి లోక్‌సభ టికెట్లు ఇవ్వడం కుదరదని అధిష్టానం తేల్చి చెప్పిందని, అందుకే ఆయన తన కుటుంబ సభ్యుల కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారని చర్చ జరుగుతోంది. ఇలా మొత్తంగా ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి భవన్‌లో కొందరు మకాం వేయగా, మరికొందరు సెంట్రల్ ఢిల్లీలోని స్టార్ హోటళ్లలో బస చేస్తూ టికెట్ల కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

**హాజరైన సీఎం రేవంత్, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, సీఎస్, మంత్రులు**

హైదరాబాద్:

తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. అనంతరం గవర్నర్‌తో సీఎం రేవంత్ ఏకాంతంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక తదితర అంశాలపై సీఎం ఆయనకు వివరించినట్టు సమాచారం. రాష్ట్రానికి మూడో గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ వ్యవహరించనున్నారు.

ముగ్గురు గవర్నర్లు తమిళులే!

తెలంగాణ ఆవిర్భావం నుంచ ఇప్పటి వరకు రాష్ట్రానికి ముగ్గురు గవర్నర్లుగా నియమితులయ్యారు. వీరందరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనార్హం. 2014 నుంచి 2019 సెప్టెంబరు 7 వరకు ఈఎస్ఎల్ నరసింహన్ మొదటి గవర్నర్‌గా పని చేశారు. పదేండ్ల తెలంగాణ చరిత్రలో ఐదేండ్లకు పైగా నరసింహన్ సేవలందించారు. ఆయన తర్వాత 2019 సెప్టెంబరు 8 నుంచి సోమవారం వరకు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ఝార?ండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాధాకృష్ణన్‌కు కేంద్రం తెలంగాణ అదనపు బాధ్యతలను అప్పగించింది. రాష్ట్రంతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

రెండు సార్లు ఎంపీగా ఎన్నిక

తమిళనాడులోని తిరువూరులో 1957 మే 4న జన్మించిన రాధాకృష్ణన్ రాజకీయ జీవితం బీజేపీ నుంచి ప్రారంభమైంది. కోయంబత్తూర్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన 1998, 1999లో రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2004, 2014,2019 ఎన్నికల్లో ఆదే స్థానం నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం తమిళనాడు పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయ్యారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డు చైర్మెన్‌గా విధులు నిర్వహించారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి జార?ండ్ గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు.

# 25వ గ్రంథాలయ ప్రారంభోత్సవానికి వస్తా..

**ఆకర్షణకు ప్రధాని ఆశీస్సులు**

సనత్‌నగర్, మార్చి 20 :

తాను సేకరించిన పుస్తకాలతో ఈ ఏడాది చివరికి మొత్తం 25 గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానంటున్న సనత్‌నగర్ విద్యార్థిని ఆకర్షణ సతీషను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. బేగంపేట హెచ్‌పీఎసలో 8వ తరగతి చదువుతున్న ఆకర్షణ సతీష్ తాను సేకరించిన 7 వేల పుస్తకాలతో పలు ప్రాంతాల్లో ఇప్పటికే 10 గ్రంథాలయాలను నెలకొల్పింది. ఈ విషయం తెలుసుకున్న ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆకర్షణను అభినందించారు. ఈ మేరకు పీఎంవో కార్యాలయం నుంచి అందిన పిలుపు మేరకు ఈ నెల 18న సాయంత్రం తమిళనాడులోని కోయంబత్తూరు పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఆమెను కలుసుకొనేందుకు రెండు నిమిషాల సమయం ఇచ్చారు. అయితే ఊహించని విధంగా ప్రధాని విద్యార్థిని ఆకర్షణతో 23 నిమిషాలు సంభాషించారు. త్వరలో కోయంబత్తూరులోని కేన్సన్ ఆస్పత్రిలో, తిరువూరులో, తెలంగాణలో మరో 10 భరోసా సెంటర్లలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆకర్షణ సతీష్ ప్రధానికి తెలిపారు. తన సంకల్పానికి సాయంగా ప్రధాని మోదీ 2 వేల పుస్తకాలను బహుమతిగా అందించారని, 25వ గ్రంథాలయ ప్రారంభోత్సవానికి వస్తానని హామీ ఇచ్చి ఆశీర్వదించారని ఆకర్షణ సతీష్ తెలిపారు.

# వైసీపీ.. వలంటీర్!

**కార్యకర్తలను మించి వలంటీర్ల బరితెగింపు**

**మంత్రి సురేశ్, చెవిరెడ్డితో చెట్టపట్టాల్.. పుట్టపర్తిలో కార్యకర్తల్లా చిందులు**

**అనిల్‌కుమార్‌కు జైకొట్టి కరపత్రాల పంపిణీ.. సోషల్‌మీడియాలో వైరల్**

**గుయారు జిల్లాలో 45 మంది తొలగింపు.. చిలకలూరిపేటలో వీఆర్ఏపై వేటు**

ఎన్నికల కోడ్ అడ్డుగా ఉన్నా వలంటీర్లు హద్దుమీరుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థుల ప్రచారంలో అత్యుత్సాహం చూపుతున్నారు. బుధవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మంత్రి సురేశ్, వైసీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో వలంటీర్లు పొన్నూరి సురేశ్, సిరిమల్లె మణికంఠ, దేపూరి శివయ్య, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ కామినేని కొండలరావు... పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ఈర లక్కప్పతో కలిసి రాళ్లపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెండు రోజులుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నాడు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండల కేంద్రంలో వైసీపీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నిర్వహించిన ప్రచారంలో గోరంట్లపల్లి గ్రామ వలంటీరు హర్షద్ చిందులు వేస్తూ ఇంటింటికీ తిరిగారు. కొత్తచెరువు బీసీ కాలనీలో 4వ సచివాలయం వలంటీరు సాయిప్రకాశ్, ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్న సుదర్శన్‌బాబు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కల్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో వైసీపీ అభ్యర్థి, ఎంపీ తలారి రంగయ్యతో కలిసి వార్డు వలంటీరు రిజ్వాన్ ప్రచారంలో పాల్గొన్నాడు. పల్నాడు జిల్లా వినుకొండ మండలం ఏనుగుపాలెంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, నరసరావుపేట పార్లమెంటు వైసీపీ అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వలంటీర్లు వజ్జ రామకోటేశ్వరరావు, పిలికదుపుల నాగరాజు, గుమ్మ వెంకటేశ్వర్లు సందడిచేశారు. అనీల్‌కుమార్‌యాదవ్ బెల్లంకొండలో నిర్వహించిన ప్రచారంలో బెల్లంకొండకు చెందిన వలంటీర్ పర్వతం రాములు వైసీపీకి అనుకూలంగా నినాదాలు చేశారు. దీనిపై టీడీపీ నాయకులు...పెదకూరపాడు రిటర్నింగ్ అధికారికి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం పాతపాడులో ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు నిర్వహించిన ప్రచారంలో ఆ గ్రామానికి చెందిన ఇద్దరు వలంటీర్లు పాల్గొన్నారు. బాపట్ల జిల్లా అద్దంకి మండలం గోపాలపురంలో మంగళవారం రాత్రి వైసీపీ అద్దంకి అభ్యర్థి హనిమిరెడ్డి ఎన్నికల ప్రచారంలో 1వ వార్డు వలంటీర్ నారాయణ ప్రచారంలో పాల్గొన్న ఫొటోలు, వీడియోలు వైరలయ్యాయి.

## వలంటీర్లపై ఈసీ కొరడా

వైసీపీ సమన్వయకర్తల సమావేశాలకు హాజరవుతున్న 45మంది వలంటీర్లను గుంటూరు జిల్లా అధికారులు విధుల నుంచి తొలగించారు. ఈ నెల 16న ఎన్నికల కోడ్ అమలులోకి రాగా అదే రోజున గుంటూరు జిల్లా పొన్నూరు అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఏర్పాటు చేసిన సమావేశానికి పలువురు వలంటీర్లు హాజరయ్యారు. ఈ వ్యవహారంపై ఎన్నికల సంఘం సీఈవో ఎంకే మీనా ఆగ్రహం వ్యక్తం చేయ డంతో విచారణ జరిపి ఆ వలంటీర్లను తొలగించారు. పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామ పంచాయతీలో వైసీపీ సమావేశానికి హాజరైన వెనిగండ్లకు చెందిన ఇద్దరు, తక్కెళ్లపాడుకు చెందిన ఐదుగురు, పెదకాకానికి చెందిన ఒక వలంటీర్‌ని కూడా తొలగించారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్న జె.వెంకటంపల్లికి చెందిన వలంటీర్ శ్రీనివాసులు, మద్యం అక్రమ రవాణా చేస్తున్న పూలకుంటకు చెందిన వలంటీరు హనుమంతును విధుల నుంచి తొలగించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న ఉపాధ్యాయుడు ఎస్. రామాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ జె.శివప్రసాద్‌ను సస్పెండ్ చేశామని శ్రీసత్యసాయి జిల్లా డీఈవో మీనాక్షి తెలిపారు. విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 19వ వార్డు వలంటీర్ పి.కరుణను కలెక్టర్ విధుల నుంచి తొలగించారు. ఉండి మండలం ఉణుదుర్రు గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న తొమ్మిదిమంది గ్రామ వలంటీర్లను విధుల నుంచి తొలగించినట్టు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.

## వలంటీర్ వద్ద 66 మద్యం బాటిళ్లు స్వాధీనం

మోపిదేవి, మార్చి 20 : కృష్ణా జిల్లా మోపిదేవి మండలం కప్తానుపాలెంలో ఎస్ఈబీ అధికారులు బుధవారం రాత్రి చేసిన దాడిలో వలంటీరు వద్ద 66 మద్యం (క్వార్టర్ బాటిళ్ల)ను స్వాధీనం చేసుకున్నారు. వలంటీరుగా పనిచేస్తున్న డి.వేణు ఇంటిలో అధికమొత్తంలో మద్యం బాటిళ్లు ఉన్నాయనే సమాచారంతో పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. అధికమొత్తంలో మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నా అధికారపార్టీ నాయకుల ఒత్తిడి కారణంగా 66 మద్యం బాటిళ్లనే లెక్కచూపుతున్నారని గ్రామస్తులు చెప్పుకుంటున్నారు

# మలి జాబితాపై ఉత్కంఠ!

**ఇంకా విడుదల కాని కాంగ్రెస్ 'లోక్‌సభ' రెండో లిస్ట్**

**పెండింగ్‌లో ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, భువనగిరి, హైదరాబాద్**

**నేడు సీఈసీలో తెలంగాణపై లేని చర్చ.. ఇతర రాష్ట్రాల జాబితాతో కలిసి ప్రకటించే చాన్స్**

**కారు దిగిన నేతలకు కాంగ్రెస్‌లో సీట్లు!**

హైదరాబాద్, మార్చి 20 : లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల మలి జాబితాపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సామాజిక సమతుల్యత, ఆర్థిక పరిస్థితి, నేతలకు ఇచ్చిన హామీలు, సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థుల ఎంపికపై ఏఐసీసీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) ఈ నెల 19న సుదీర్ఘంగా చర్చించినా.. ఆరేడు సీట్లపై ఇంకా స్పష్టత రానట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, భువనగిరి, హైదరాబాద్ సీట్లలో అభ్యర్థుల ఎంపిక పెండింగ్‌లో పడినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అన్ని సీట్లపైనా స్పష్టత వచ్చాకే అధిష్ఠానం జాబితాను ప్రకటిస్తుందా.. లేక స్పష్టత వచ్చిన సీట్లకు అభ్యర్థులను గురువారం ప్రకటిస్తుందా.. అన్న చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. 19న జరిగిన సీఈసీ సమావేశంలో సికింద్రాబాద్ (దానం నాగేందర్), మల్కాజిగిరి (పట్నం సునీతా మహేందర్‌రెడ్డి), చేవెళ్ల (రంజిత్‌రెడ్డి), వరంగల్ (పసునూరి దయాకర్), పెద్దపల్లి (గడ్డం వంశీ), నాగర్‌కర్నూలు (మల్లు రవి), ఆదిలాబాద్ (డాక్టర్ సుమలత) సీట్లపై స్పష్టత వచ్చినట్లు చెబుతున్నారు. ఇక నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, స్థానికంగా డాక్టర్ అయిన కవితారెడ్డి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్ సీటుకు ప్రవీణ్‌రెడ్డి, వెలిచాల రాజేందర్ పేర్లను సీఈసీ పరిశీలించింది. అయితే పక్కపక్కనే ఉన్న నిజామాబాద్, కరీంనగర్ సీట్లను రెడ్డి సామాజికవర్గానికి కేటాయించడంపై తర్జన భర్జన నడిచినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిజామాబాద్ సీటును బీసీకి కేటాయిస్తే ఎలా ఉంటుందన్న చర్చ కూడా జరిగినట్లు తెలిసింది. కాగా, మెదక్‌లో నీలం మధు పేరు ప్రధానంగా పరిశీలనలో ఉన్నా.. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎసలో చేరిన మరో నేత పేరు చర్చలో ఉన్నట్లు చెబుతున్నారు.

### భువనగిరికి పరిశీలనలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే!

భువనగిరి సీటుకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డికి సన్నిహితుడైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పేరు పరిశీలనలో ఉంది. అయితే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన భార్య లక్ష్మికి ఆ టికెట్ ఇప్పించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వీరే కాకుండా.. బీఆర్ఎసకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఒకరి పేరు కూడా ఇక్కడినుంచి పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఇక హైదరాబాద్ సీటుకు సుప్రీంకోర్టు న్యాయవాది అయిన షెహనాజ్ అనే మహిళ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, ఖమ్మం స్థానానికి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క భార్య, మంత్రి పొంగులేటి సోదరుడు, మరో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తనయుడితోపాటు టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ్‌కుమార్ తీవ్రంగా పోటీ పడుతుండడంతో ఆ సీటును కూడా పెండింగ్‌లో పెట్టారు. అయితే పెండింగ్‌లో ఉన్న అన్ని సీట్లపైనా చర్చ పూర్తి చేసి ఒకేసారి అభ్యర్థులను ప్రకటించాలని భావిస్తే.. తెలంగాణకు సంబంధించి మలి జాబితా హోలీ పండుగ తర్వాతనే ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు. గురువారం పలు రాష్ట్రాల్లో అభ్యర్థుల ఎంపికపై సీఈసీ మరోసారి భేటీ అవుతోంది. కానీ, ఈ భేటీలో తెలంగాణ అభ్యర్థులపై చర్చ జరగడంలేదు. ఈ భేటీ అనంతరం వివిధ రాష్ట్రాల అభ్యర్థుల జాబితా ప్రకటిస్తే.. తెలంగాణలో స్పష్టత వచ్చిన స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. వాస్తవానికి అభ్యర్థుల విషయంలో స్పష్టత వచ్చిన సీట్లను కూడా సామాజిక సమతుల్యత, ఇతర కారణాలతో అధిష్ఠానం పెండింగ్‌లో పెట్టింది.

## 2 సీట్ల కోసం మాదిగ వర్గం నేతల ఒత్తిడి..

రాష్ట్రంలో మాదిగ, మాల జనాభా నిష్పత్తి దృష్ట్యా.. మూడు ఎస్సీ రిజర్వుడు సీట్లలో రెండు మాదిగ సామాజిక వర్గానికి, ఒకటి మాల సామాజిక వర్గానికి కేటాయించాలని మాదిగ వర్గం నేతలు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. అయితే మాల వర్గానికే రెండు సీట్లు (నాగర్ కర్నూల్, పెద్దపల్లి) కేటాయిస్తున్న నేపథ్యంలో మాదిగ వర్గం నేతలు బుధవారం అధిష్ఠానం పెద్దలపై ఒత్తిడి తెచ్చారు. అలాగే సికింద్రాబాద్ సీటును బొంతు రామ్మోహన్‌కు లేదా ఆయన భార్యకు ఇస్తామంటూ గతంలో హామీ ఇవ్వగా.. తాజాగా ఈ సీటుకు దానం నాగేందర్ పేరు ఖరారైంది. కానీ, ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్.. కాంగ్రెస్ బీ ఫారంపై పోటీ చేయాలంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుందన్న చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల మలి జాబితా ప్రకటన పట్ల కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. అయితే ఈ జాబితాలో ఇప్పటికే ఖరారైనట్లు చెబుతున్న సీట్లలో.. కారు దిగిన నేతలకే ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. రంజిత్‌రెడ్డి, పసునూరి దయాకర్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు కాగా.. దానం నాగేందర్ ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే. సునీతామహేందర్‌రెడ్డి ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక గడ్డం వంశీ.. బీజేపీ నుంచి అసెంబ్లీ ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీలో చేరారు. మెదక్‌లో ప్రధానంగా పరిశీలనలో ఉన్న నీలం మధు కూడా ఇటీవల బీఆర్ఎస్ నుంచే వచ్చి చేరారు. కాగా, ఆదిలాబాద్ సీటుకు ఖరారైన డాక్టర్ సుమలత, హైదరాబాద్, నిజామాబాద్ సీట్లకు చర్చలో ఉన్న షెహనాజ్, కవితారెడ్డి కాంగ్రెసకు పార్టీకి కొత్త ముఖాలు.

# డెడ్ స్టోరేజీకి కడెం ప్రాజెక్టు

రైతులకు వరప్రదాయనిగా ఉన్న కడెం ప్రాజెక్టు.. నేడు రైతులకు నీరందించలేని దుస్థితికి చేరింది. ప్రతి ఏటా రెండు పంటలకు సరిపడా నీరందిస్తూ.. కర్షకులకు తోడుగా నిలిచే ఈ ప్రాజెక్టు దయనీయ స్థితికి చేరింది. దీనకంతటికీ పాలకులు.. అధికారుల నిర్లక్ష్యమే కారణం. కుండపోత వర్షం, భారీగా వరద వచ్చి ప్రాజెక్టులో నిలిచినా ఆ నీటిని నిల్వ చేసుకునేందుకు గత ప్రభుత్వంలో అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో కిందికిపోవాల్సి వచ్చింది. నీరంతా వర్షాకాలంలోనే వెళ్లిపోవడంతో ప్రస్తుత యాసంగి పంటలకు నీరందించలేని దుస్థితిలో కడెం ప్రాజెక్టు ఉంది. చివరికి పంటలు వేయొద్దని అధికారులు ప్రకటించాల్సి వచ్చింది. కడెం ప్రాజెక్టుకే క్రాప్ హాలిడే ప్రకటించారు.. ప్రాజెక్టు ఉన్నా నీరు లేకపోవడంతో వేలాది ఎకరాలు బీళ్లుగా మారాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 2.96టీఎంసీ(శతకోటి ఘనపుటడుగులు)లు మాత్రమే నీరు నిల్వ ఉండటంతో కాల్వల ద్వారా నీటి సరఫరా నిలిపివేశారు. కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగిస్తున్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి ఈ దుస్థితిని చూడాల్సి వచ్చిందని అన్నదాతలు వాపోతున్నారు. ఆ ప్రాంతాన్ని నవతెలంగాణ సందర్శించినప్పుడు రైతుల బాధలు వర్ణనాతీతం. ఈ ప్రాజెక్టు ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో ఉంది. ఇక్కడ నుంచి గతంలో ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ గెలిచినా ప్రాజెక్టు అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. వరద వచ్చినప్పుడల్లా టెక్నికల్ అధికారులు కేంద్రం నుంచి వచ్చి ప్రాజెక్టును చూసి పోతున్నారు తప్ప ..నిధుల కేటాయింపు శూన్యమే.

నిర్మల్ జిల్లాలోని ఈ ప్రాజెక్టు ప్రకృతి అందాలకే పరిమితం కాకుండా.. అన్నదాతలకు కల్పతరువు. 1955 ఏడాదిలో 7.60టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు అన్నదాతలకు వర ప్రదాయనిగా మారింది. ఈ ప్రాజెక్టు ఆయకట్టు కింద 68,500 ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. ప్రతి ఏటా ఖరీఫ్‌లో సుమారు 50వేల ఎకరాల్లో పంటలు సాగుచేస్తుంటారు. రబీ సీజన్‌లో 35వేల ఎకరాల్లో పంటలకు నీరందిస్తుంది. కానీ గత వర్షాకాలంలో సంభవించిన వరదల కారణంగా ప్రాజెక్టు పరిస్థితి ఒక్కసారిగా ఆందోళనకరంగా మారింది. అధిక వర్షాల కారణంగా ఏకంగా 60టీఎంసీల నీరు ఈ ప్రాజెక్టులోకి పోటెత్తడంతో గేట్లు తట్టుకోలేకపోయాయి. పాత గేట్లు కావడంతో తెరుచుకోలేకపోవడం..రూప్ తాడు తెగిపోయి కౌంటర్ వెయిట్‌లు కొట్టుకుపోయాయి. మరో రెండు మూడుగేట్లు తెరుచుకోలేదు. ఒకవైపు వరద పోటెత్తడం..మరోవైపు గేట్లు మొరాయించడంతో ప్రాజెక్టు మనుగడపై భయాందోళన రేకెత్తించింది. పరిసర గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఇరిగేషన్ అధికారులు ఏకంగా 50టీఎంసీల నీటిని కిందకు వదిలిపెట్టారు. గేట్లు తెరుచుకోకపోవడం..మరమ్మతులు చేయించని కారణంగా ప్రాజెక్టులో నీరంతా కిందకు వెళ్లిపోయింది. ఫలితంగా డెడ్ స్టోరేజీకి వెళ్లిపోయింది. దీనిని పరిశీలించేందుకు కేంద్రం నుంచి టెక్నికల్ టీమ్ కూడా వచ్చింది. ప్రాజెక్టు అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితమైనాయి.బీళ్లుగా మారిన పొలాలు

ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 7.60టీఎంసీలు కాగా.. ఖరీఫ్ పంటలకు సాగునీరందించగా.. ప్రతి ఏటా రబీ సాగు కోసం 4టీఎంసీల నీటిని నిల్వ చేస్తుంటారు. ఈ ప్రాజెక్టు ఆయకట్టు కింద కుడి, ఎడమ కాల్వల ద్వారా యాసంగి సీజన్‌లో వరి, మెట్ట పంటలు సుమారు 35వేల ఎకరాలకు సాగునీరందిస్తారు. కానీ వరద నీరంతా కిందకు వెళ్లిపోవడంతో ప్రస్తుతం 2.96టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంది. ఈ నీటితో రబీ పంటలకు సాగునీరందించడం సాధ్యమయ్యే పరిస్థితి లేకపోవడంతో అధికారులు తాజాగా క్రాప్ హాలిడే ప్రకటించారు. దీంతో ఈ ఏడాది రబీలో 35వేల ఎకరాలు బీళ్లుగా మారాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి ఇలాంటి పరిస్థితి వచ్చిందని స్థానికులు, పరిసర గ్రామాల్లోని రైతులు చెబుతున్నారు. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించాలని అధికారులు అప్పటి పాలకులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతోనే ఈ సమస్య వచ్చిందని చెబుతున్నారు. కడెం మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ఈ రైతు పేరు జిన్క భూమన్న. ప్రాజెక్టు ఎడమ కాల్వ కింద రబీలో నీరు వస్తుందనే ఆశతో మూడు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. కానీ కాల్వ ద్వారా నీటి సరఫరా కాకపోవడంతో ప్రాజెక్టు కింద లీకేజీ నీటిలో మోటార్లు పెట్టి రెండు ఎకరాలు తడిపాడు. మరో ఎకరం పంటకు నీరందించలేని పరిస్థితి ఉండటంతో పంట ఎండిపోయి గేదెలు, ఆవులకు మేతగా వినియోగమవుతోందని చెబుతున్నారు.

బీడు పొలాన్ని చూపిస్తున్న ఈ రైతు పేరు బైరి ఆనంద్. ప్రతి ఏటా రబీలో ప్రాజెక్టు ఎడమ కాల్వ ద్వారా రెండు ఎకరాల్లో వరి సాగుచేసేవారు. కానీ ఏడాది నీటి సరఫరా కాకపోవడంతో పొలం సాగు చేయలేదు. అధికారులు క్రాప్ హాలిడే ప్రకటించడంతో ఈ ప్రాజెక్టు ఆయకట్టు కింద వేలాది మంది రైతులు పంటలు వేయలేని పరిస్థితి కనిపిస్తోంది.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎకరాకు రు 25 వేల నష్టపరిహారం ఇవ్వాలి**
**ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదు**
**బండి సంజయ్**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-20(అక్షరం న్యూస్)**
ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకిచ్చిన హామీలన్నీ ఎందుకు అమలు చేయడం లేదు. పంట నష్టపోతే తక్షణమే నష్టపరిహారం అందేలా పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామన్నరు. ఏమైంది? ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తామన్నారు. ఏది? రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేల సహాయం అందిస్తామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పండించిన పంటకు క్వింటాల్ కు 5 వందల రూపాయలు బోనస్ ఇస్తామన్నారు%ా% రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చి 100 రోజులైంది. మరి ఏమైంది? వీటిలో ఒక్కటంటే ఒక్క హామీనైనా అమలు చేశారా? కాంగ్రెస్ పాలనకు, బీఆర్ఎస్ పాలనకు తేడా ఏముంది?" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలము లో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు మెరుగు అంజగౌడ్ ,బీజేపీ శ్రేణుల తో కలిసి బండి సంజయ్ పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని, ప్రభుత్వం నుండి సాయమందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం ముస్తాబాద్ మండల కేంద్రం లో విద్యుత్ స్తంభం విరిగి మృతి చెందిన ఎల్సాని దేవయ్య కుటుంబాన్ని పరామర్శించారు

**"ఆరు లక్షలు అప్పు చేసిన...మహిళ రైతు ఆవేదన**

6 లక్షలు అప్పు చేసి మా పొలానికి పెట్టుబడి పెట్టి సాగు చేశాం. ఇయాళ పంట మొత్తం నీళ్లపాలాయే...నేనేం చేయాలి సారు... నా పిల్లలను, కుటుంబం గడిచేదెట్ల" అంటూ గన్నేవారి పల్లి మహిళ రైతు బోరున విలపించింది. రైతుల చెప్తున్న బాధలు కన్నీళ్లు పెట్టించాయి. రైతులకు సాయం అందించడంలో మొన్నటిదాకా కేసీఆర్ మోసం చేస్తే, ఇప్పుడు కాంగ్రెసోళ్లు మోసం చేస్తున్నారు. రైతులకు సాయం అందే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాను. రైతన్నలు ధైర్యంగా ఉండాలని బండి వారికి భరోసా కల్పించారు
పంట నష్టంతో చేసిన అప్పులు తీరే పరిస్థితి లేదని, ఏం చేయాలో పాలుపోవడం లేదని ముస్తాబాద్ కు చెందిన కౌలు రైతు నారాయణ కన్నీటిపర్యంతమయ్యారు. కౌలు రైతు నారాయణ కుటుంబానికి బాధపడొద్దని, ధైర్యంగా ఉండాలని బండి సంజయ్ చెప్పారు. నష్టపోయిన పొలాలను పరిశీలించారు. పంట నష్టపోయిన బాధిత రైతుల నుండి వివరాలు సేకరించారు.





పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కేసీఆర్ లాగా రైతులను మోసం చేయొద్దన్నారు. సిరిసిల్ల జిల్లా రైతులను ఆదుకోవాలన్నారు. అప్పులు చేసి పంటలు వేశారని.. చేతికి వచ్చే సమయానికి వర్షం పాలైందని తెలిపారు. పదేళ్లలో ఒక్క రైతుకు కూడా పంట నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు
పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు... గత ప్రభుత్వం కేసీఆర్ లాగా రైతులను మోసం చేయొద్దన్నారు. సిరిసిల్ల జిల్లా రైతులను ఆదుకోవాలన్నారు. అప్పులు చేసి పంటలు వేశారని.. చేతికి వచ్చే సమయానికి వర్షం పాలైందని తెలిపారు. పదేళ్లలో ఒక్క రైతుకు కూడా పంట నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. పంటల బీమా అమలు చేయాలని.. ఎన్నికల పేరుతో కాలయాపన చేయొద్దని హితవుపలికారు. రైతులను ఆదుకోవాలని... తామూ సహకరిస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు.
కాగా.. రెండు రోజుల క్రితం సిరిసిల్లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడిన విషయం తెలిసిందే. వరి కోత దశలో ఉన్న వరి పొలాలకు వడగండ్ల వానతో నష్టం వాటిల్లింది. అకాల వర్షానికి వరి పంటలు నేలరాలాయి. చేతికి వచ్చిన పంట అకాల వర్షాలకు దెబ్బతినడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు వీరి వెంట బీజేపీ మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ, కాపా సుధాకర్..





**ఖమ్మం/తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తులూరి రమేష్ కుమార్తె లక్ష్మీ దీపిక, రాజేష్ ఎంగేజ్మెంట్ కార్యక్రమం బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు
కాపా సుధాకర్ హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, పఠాన్ నిజాం, రఘుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, మువ్వా రోషయ్య , షేక్ బాబు,
దానేలు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన రెవిన్యూ డివిజనల్ అధికారి



**నల్గొండ /అడవిదేవులపల్లి/ మార్చ్ 20/ అక్షరం టౌన్ న్యూస్ :**
పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించడం కొరకు అడవిదేవులపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న పోలింగ్ స్టేషన్లను మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు పరిశీలించారు తదనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాల ను సందర్శించి భోజనం మరియు వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని కోరారు వారి వెంట తహసిల్దార్ మరియు ఎంపీడీవో కరుణాకర్ ఎం పి ఓ మోషిన్ అహ్మద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ పాల్గొన్నారు

## సూరంపల్లి రామారావును పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్...



**ఖమ్మం/ వైరా మార్చి 20 (అక్షరంన్యూస్)**
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కొనిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావుపై ఇటీవల గుర్తుతెలియని దుండగులు గాయపరిచిన విషయం తెలిసిందే. గత కొన్ని రోజులగా ఆయన హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా బుధవారం వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ హైదరాబాద్ వెళ్లి సూరంపల్లి రామారావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కోరారు. దుండగులకు కఠిన శిక్ష పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## బండి కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు



**రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/మార్చి-20(అక్షరం న్యూస్)**
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కారును పోలీసులు తనిఖీ చేశారు. ముస్తాబాద్ మండలంలో సోమవారం మంగళవారం కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడానికి వస్తున్న క్రమంలో స్థానిక వెంకట్రావుపల్లి స్టేజి వద్ద బండి సంజయ్ కాన్వాయ్ ని పోలీసులు ఆపి క్షుణ్ణంగా పరిశీలించి వదిలేశారు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టు ఏర్పాటుచేసి తనిఖీ చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు



## గోదావరిఖనిలో పిల్లల ఆస్పత్రిలో ప్రారంభించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని మార్చి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని శ్రీ సాయి ఆదిత్య పిల్లల హాస్పిటల్ ను ప్రారంభించారు. అల్ట్రా సండ్ స్కాన్ సెంటర్ ప్ర డాక్టర్ కోటేశ్వరరావు పిల్లల వైద్య నిపుణులు మరియు డాక్టర్ సంధ్యారాణి రేడియాలజిస్ట్ వారి సాధ్యంలో అల్ట్రా సౌండ్ స్కాన్ సెంటర్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్లు మేయర్ డా: బంగి అనిల్ కుమార్, దామెర అనిల్ కుమార్, క్యాస శ్రీనివాస్, మోహన్ రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, రాజేష్ శర్మ సింహాచలం, చంద్రమౌళి, శేఖర్ రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్)**
ఖమ్మం స్థానిక ట్రంక్ ప్రాంతం లోని ఆర్జేసి కళాశాల సమీపంలో ఫోర్ వీలర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తి ని తీర్చేందుకు చలివే%శీ%ద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ వారినిఆయన ఈ సందర్భంగా అభినందించారు. అసోషియన్ బాధ్యులు ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్ లోనూ కొనసాగించాలని కృష్ణ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హరినాథ్, కేసగాని రవి, పొన్నూరు లక్ష్మణ్,కెవి చారి,బుజ్జి,భాస్కర్, ఇబ్రహీం,ఎస్. కె.పాషాతదితరులు పాల్గొన్నారు.




## ప్రశ్నించడమే పత్రిక సహజ లక్షణం: రఫీ.



**కరీంనగర్/సైదాపూర్,మార్చి20(అక్షరం న్యూస్):**
ప్రశ్నించడమే పత్రిక సహజ లక్షణం అని తెలంగాణ వాని సైదాపూర్ రిపోర్టర్ రఫీ అన్నారు.హనుమకొండ హరిత హొటల్లో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల ఆర్సి లు బ్యూరోలు ఇన్చార్జిలు వివిధ మండలాల రిపోర్టర్స్ 12వ వార్షికోత్సవ సమావేశంలో హాజరై ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ వాణి ఎడిటర్ జేరిపోతుల సంపత్,స్టేట్ కోఆర్డినేటర్ మామునూరి సంపత్,అఫ్జల్ పఠాన్,న్యూస్ కో ఆర్డినేటర్ విలేకరులు పాల్గొన్నట్లు రఫీ తెలిపారు.

## విద్యుదాఘాతంతో అర్టిజన్ విద్యుత్తు కార్మికుడి మృతి



**జనగామజిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 20:**
విద్యుదాఘాతంతో మండలంలోని ఖిలాషాపూర్ విద్యుత్తు సబ్-స్టేషన్లో అర్టిజన్ కార్మికుడిగా పని చేస్తున్న మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బర్మ రవి(50) మృతి చెందిన సంఘటన వెల్లి గ్రామంలో బుధవారం సాయ%శీ%త్రం చోటు చేసుకుంది. విద్యుత్తు శాఖలో అర్టిజన్ కార్మికుడిగా పని చేస్తున్న బర్మ రవి వెల్ది గ్రామంలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు సరఫరా కావడంతో విద్యుత్తు షాక్కు గురై ట్రాన్స్ఫార్మర్ పై నుండి కిందపడ్డాడు. విద్యుత్తు షాక్ తో పాటు సీసీ రోడ్డుపై పడడడంతో తలకు తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం వరంగల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. ట్రాన్సఫార్మర్ను ఆఫ్ చేసినప్పటికి, గ్రామంలో ఎవరి ఇంట్లోనైనా ఇన్వర్టర్ ఉండి ఉంటే దాని ద్వారా విద్యుత్తు సరఫరా అయ్యే అవకాశముందని, అలాంటి సంఘటనతోనే రవి విద్యుత్తు షాక్ కు గురై ఉండవచ్చునన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య యాదలక్ష్మి,కు మారుడు. కుమార్తె ఉన్నారు.

## వీరయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు..

**ఖమ్మం/తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని కొత్త వెంకటగిరి గ్రామంలో ఇటీవల పాకాలపాటి వీరయ్య మృతి చెందారు ఆయన దశదినకర్మ బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుహాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులర్పించిన వారిలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్,, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రగపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుకటికి కిరణ్ కుమార్, దివెల వెంకటేశ్వరరావు, వెంకట్రామయ్య ఉన్నారు.



# చట్టసభల్లో బి.సి వాటా సాధనకై ఎర్రకోటను ముట్టడిస్తాం

## చట్టసభల్లో బి.సి వాటా కోసం 400 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి
## ఖిలాషాపురం లో మహా పాదయాత్ర విరామ సభ






**జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) మార్చి 20:**
చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం భారతదేశ నలుమూలల ప్రజలతో ఢిల్లీ ఎర్రకోటను ముట్టడించాలని బి.సి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. చట్టసభల్లో వాటా సాధన కోసం మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరుగోన్ పల్లి గ్రామం వీరుడు పండుగ సాయన్న వద్ద ఈనెల ఒకటిన మొదలైన బి.సి మహా పాదయాత్ర బుధవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ సర్దార్ సర్వాయి పాపన్న ఖిలాలో జరిగిన విరామ సభలో వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. పాదయాత్రకు నాయకత్వం వహించిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, హిందూ బి.సి మహాసభ వ్యవస్థాపక అద్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ లు మాట్లాడుతూ సకల సామాజిక రంగాల్లో బి.సి లకు రావాల్సిన న్యాయమైన వాటా సాధన ఉద్యమంలో బాగంగా చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం 20 రోజుల పాటు 400 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసామని, ఎన్ని కష్టాలు వచ్చినా ఎండల్లో బి.సి వీరులను స్మరిస్తూ వారి స్థలాలను సందర్శించి వేలాది ప్రజలతో మమేకమై పాదయాత్ర కొనసాగించామని పార్లమెంటు ఎన్నికల రీత్యా పాదయాత్రకు విరామం ఇచ్చామని ఎన్నికల తర్వాత ఈ యాత్రను ఇదే సర్వాయి పాపన్న ఖిలాషాపూర్ నుండి పునఃప్రారంభం చేసి లాల్ ఖిలా వరకు కొనసాగించి లక్షలాది ప్రజలను కదిలించి చట్టసభల్లో బి.సి ల వాటా సాధిస్తామని అన్నారు.

వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బి.సి ల సమస్య ఏ ఒక్క రాష్ట్ర సమస్య కాదని ఈ దేశ సమస్య అని అలాంటి సమస్య పరిష్కారం కోసం దేశవ్యాప్త ఉద్యమం చేయాలని ఆ ఉద్యమానికి తెలంగాణలో రాచేసిన ఉద్యమం అంటుకొని దేశంలోని ఆధిపత్యవర్గ పాలకులను కట్టడి చేస్తుందని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఉద్యమానికి ప్రతి ఒక్కరూ వారికి తోచిన విధంగా సహాయం చేయాలని, ముఖ్యంగా ఎదిగిన బి.సి లు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో వాటా కోసం ప్రజాస్వామ్యబద్ధంగా మొదలైన ఈ ఉదమాన్ని ఈ దేశ పాలకులు గౌరవించి, అర్థం చేసుకొని చట్టసభల్లో వాటా ఇవ్వాలని లేదంటే ఆధిపత్య పార్టీలను, వారి కార్యాలయాలను, వారి ఇళ్లను, అసెంబ్లీ, పార్లమెంటులను ముట్టడిస్తామని అన్నారు. ఈ విరామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం బి.సి మహా పాదయాత్ర సైనికులకు మేమెంటోలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, రఘునాథపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మేకల వరలక్ష్మి, రఘునాథపల్లి మాజీ జెడ్పీటీసీ రాంబాబు, మున్నూరు కాపు సంక్షేమ సంఘం సర్దార్ పుట్టం పురుషోత్తం, ఖిలాషాపురం సర్పంచ్ శ్రీధర్ గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు పాలడుగు శ్రీనివాస్, అశోక్ యాదవ్, ఎలిషాల దత్తాత్రేయ, బి.సి జనసభ వ్యవస్థాపక అధ్యక్షులు రాజారాం యాదవ్, బి.సి కులాల ఐక్య వేదిక, రాష్ట్ర నాయకులు బనుక సిద్దిరాజ్ యాదవ్, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు వాసు కె యాదవ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి పూజారి వెంకటేశ్వర్లు, ఆర్ టి సి బి.సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బి.సి కుల సంఘాల ఐక్య వేదిక నాయకులు మహేష్ గౌడ్, ఆల్ ఇండియా ఒబిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సర్వాయి పాపన్న సేన నాయకులు పంజాల శ్రావణ్ కుమార్, న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి, ఎగ్గడి సుందర్ రామ్, బి.సి యునైటెడ్ ఫ్రంట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పాలూరు రామకృష్ణ, నవసంఘర్షన సమితి అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎం.బి.సి రాష్ట్ర మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, చెరిగల్ సర్పంచ్ సారంగపాని, కోదాడ పి ఎ సి ఎస్ ఛైర్మన్ ఆవుల రామారావు, ఖిలాఘన్పూర్ సర్పంచ్ కె వెంకటరమణ, ఎం.బి.సి వాణి ఎడిటర్ బెక్కం వెంకట్, సంచారజాతుల జాక్ నాయకులు పాండు వంశరాజుల, వివిధ నాయకులు గుమ్మడి రాజుల సాంబన్న, కమ్మగాని వెంకటేష్, మేకల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# మేడిపల్లి సెంటర్లో షాపులు తొలగించిన మున్సిపల్ కార్పొరేషన్





జ్యోతి నగర్ మార్చ్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో రాజీవ్ రహదారిని అనుకొని ఉన్న గ్రీన్ బెల్ట్ భూముల్లోని షాపులను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు బుధవారం తొలగించారు. వారం రోజుల క్రితం నోటీసులు జారీ చేసినప్పటికీ షాపులు తొలగించకపోవడంతో బుధవారం క్రేన్ సాయంతో షాపులను కులగొట్టారు. వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయినప్పటికీ తొలగింపు ప్రక్రియ పూర్తి చేశారు కొంతమంది తమ షాపులలోని సామాన్లను తామే తీసుకుపోయారు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తొలగింపు ప్రక్రియను దగ్గరుండి నిర్వహించారు. ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ వ్యాపారులకు ఎన్ టి పి సి వారసంత పక్కన స్థలాలు కేటాయించామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఆసిఫ్ పాషా తెలిపారు. షాపులు తొలగించడానికి అందరూ ఒప్పుకున్న కొంతమంది టిఆర్ఎస్ నాయకులు వారిని తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు మేడిపల్లి సెంటర్లో అనేక ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ఈ కార్యక్రమం చేపట్టారని మొత్తం 30 మందికి షాపులు కేటాయిస్తున్నామని ఆయన చెప్పారు

# కేసముద్రంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా....

### - వాగులు,ఏరులే టార్గెట్...
### - పట్టించుకోని సంబంధిత అధికారులు...









**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 20/అక్షరం న్యూస్:-**
మండలంలో ఇసుక మాఫియా రోజురోజుకు రెచ్చిపోతుంది.రోజుకు వందల ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు.అధికారులు మాత్రం అక్రమార్కులను చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. అనాధికారికంగా ఇసుక తరలిస్తున్నారని తెలిసి రెక్కీ నిర్వహించి పట్టుకున్న పది నిమిషాల్లోనే ఆ ట్రాక్టర్లు తమకు సంబంధించిన వ్యక్తులది వదిలేయ్ అని మండల నాయకుల నుండి అధికారులకు ఫోన్లలో మోతలు మోగుతాయి.కుదరదు అక్రమంగా ఇసుక తరలించడం నేరం అని అధికారులు బదులిస్తే వెంటనే ఎమ్మెల్యే నుంచో లేక ఎమ్మెల్సీ నుంచో చెప్పించమంటావా అంటూ సంబంధిత అధికారులపై గాంఢ్రిస్తారు.ఎందుకంటే ప్రతి ఇసుక ట్రాక్టర్లో ఎంతో కొంత వాటా ఉంటుంది.దీంతో అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది.ఫిర్యాదులు వచ్చిన సంబంధిత అధికారులు మాత్రం తమకు కాదులే అన్న చందంగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.మండలంలో వట్టి వాగు ప్రాంతాలైన కాట్రపల్లి,అర్పణ పల్లి, ఉప్పరపల్లి,వెంకటగిరి పెనుగొండ గ్రామాల నుండి నిత్యం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు.రాత్రి పగలు తేడా లేకుండా అధికారుల కనుసన్నల్లో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుంది.వట్టివాగు హరిహర ప్రాంతాల్లో లక్షల్లో ఇసుక వ్యాపారం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు మాత్రం ప్రతినెల భారీ మొత్తం అప్పజెప్పడంతో అక్రమ వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది.కొంతమంది ఇసుక మాఫియా యజమానులు ఒక టీం గా ఏర్పడి సహజ సంపదను అక్రమంగా దోచేస్తున్నారు.మండలంలోని వివిధ గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లకు ఇండ్లకు ఇతరత్రా పనులు జోరుగా సాగుతుండటంతో ఇసుకకు బలే గిరాకుంది.సిసి రోడ్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్లకైతే ట్రిప్పుకు 3000 నుంచి 3500 వరకు, ఇండ్లను నిర్మించుకునే యజమానులకు 4000 నుంచి 5000 వరకు ఇసుకను విక్రయిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు.ఇసుక మాఫియా చేసే ట్రాక్టర్ల యజమానుల డ్రైవర్లకు లైసెన్సులు,బండ్లకు రిజిస్ట్రేషన్లు లేకున్నా కూడా రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారంటూ మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తరచు టిఎస్ 02 యుడి 6596,టిఎస్ 02 యుడి 6597,టిఎస్ 26 టిఎ 2584,ఎపి36 ఎఎమ్ 7208,టిఎస్ 35డి8726,టిఎస్ 04 ఈపి 0353 గల నెంబర్లు కలిగిన వాహనాలు ఇసుక మాఫియాలో పేట్రేగిపోతున్నాయి.మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మాఫియాను అరికడతారా లేక చూసి చూడనట్లు వదిలేస్తారా వేచి చూడాల్సిందే మరి...

# నేతకానిలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం కు తగిన బుద్ధి చెప్పాలి

**నేతకానిల ఆస్తిత్వం ను కాపాడుకోవాలి.**
**నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం.మురళి.**



మహబూబాబాద్ జిల్లా గంగారం మార్చి 20 (అక్షరం న్యూస్): ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 36 కార్పొరేషన్లలో నేతకాని మహార్ కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం పట్ల నేతకాని మహల్ సంఘం జిల్లా అధ్య క్షులు దుర్గం మురళి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కార్పొ రేషన్ చైర్మన్ పదవులలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సామజిక వర్గాలను కలిపి 37 మందిని నియమించిన కాంగ్రెస్ ప్రభు త్వం తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల జనాభా కలిగి ఉన్న ఎస్సీ నేతకాని సమాజానికి అవకాశం ఇవ్వకపోవడం పై ఆయన మండిపడ్డారు. నేతకాని సమాజాన్ని గుర్తించి నామినేటెడ్ పద వుల్లో అవకాశం కల్పించాలని లేకుంటే జరుగబోయే పార్లమెం ట్ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వనికి మహర్ నేతకాని సమా జం తరపున తగిన బుద్ధి చెప్పుతామని దుర్గం.మురళి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో నేతకాని సమాజం నుండి రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది సీనియర్ నాయకులు పార్టీని నమ్ముకొని ఉన్నప్పటికీ ఏ ఒక్కరికి కూడా కార్పొరేషన్ చైర్మన్ కానీ, నామినేటెడ్ పదవులలో అవకాశం ఇవ్వకపోవడం విచారకరమని పేర్కొన్నారు. కావున సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నేతకాని మహర్లను గుర్తించి వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అండగా నిలవల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఉదారత చాటిన ముస్లిం యువకుడు

**-పోచమ్మ ఆలయానికి స్వంత ఖర్చులతో నీటి సౌకర్యం ఏర్పాటు**



**రాజన్న సిరిసిల్ల/ మార్చి- 20 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణం పద్మనగర్ 25వ వార్డులో ఇటీవల పోచమ్మ ఆలయం పునర్నిర్మాణ పనులలో భాగంగా వార్డు చెందిన ఎండి మౌలానా అనే ముస్లిం యువకుడు తన సొంత ఖర్చులతో నీటి సౌకర్యం కల్పించి తన ఉదారతను చాటాడు. వృత్తిరీత్యా మౌలానా ప్లంబింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా పోచమ్మ ఆలయానికి తన వంతుగా నీటి సౌకర్య పనులను చేసి ఉదారత చాటగా, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అతన్ని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించి ఘనంగా సన్మానించారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన పంటలకు ఎకరాలకు రూ.25 వేల నష్టపరిహారం అందించాలి

**కౌలు రైతులకు ఎకరాకు రూ.12 వేలు అందించాలని**
**ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు**

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/(అక్షరం న్యూస్) మార్చ్ 20**
గంభీరావుపేట మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్ట పోయిన రైతుల పంట పొలాలను కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సందర్శించారు.పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూస్తామని తెలిపారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అకాల వర్షాలకు పంట పోలాలు దెబ్బతిన్న రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఫసల్ బీమాను అమలు చేయక గత ప్రభుత్వం ఒక్క రైతుకు నష్టపరిహారం ఇవ్వలేదని అయినా పసరు భీమా పథకాన్ని అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు.రైతులు ఎకరాకు 20 వేల నష్టపరిహారం చెల్లించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రాణి రుద్రమ రెడ్డి. రెడ్డబోయిన గోపి.మండల బీజేపీ అద్యకుడు గంట అశోక్,బిజెపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వేణుగోపాల స్వామి జాతరకు మంత్రికి ఆహ్వానం

**కోహెడ/సిద్దిపేట,మార్చి17(అక్షరం న్యూస్)**
కోహెడ మండలం తంగళ్ళపల్లి శ్రీ వేణుగోపాల స్వామి జాతర ఉత్సవాలకు రావాల్సిందిగా బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను తంగళ్ళపల్లి వేణుగోపాలస్వామి దేవస్థానం కమిటీ మరియు గ్రామ ప్రజల పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఎంపిటిసి కోనే శేఖర్ కురుమ వారితో పాటు కమిటీ సభ్యులు చిగిరి రాజమల్లయ్య మరియు చిగిరి లక్ష్మణ్, కోనవేణి బాలకిషన్ తదితరులు ఆహ్వానించారు.



# పిచ్చుకలను రక్షించకపోతే మానవాళికి ప్రమాదం

## డిప్యూటీ తాసిల్దారు అనిల్ కుమార్

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 20(అక్షరం న్యూస్)**

బుధవారం ఓదెల మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలు సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఊర పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ ఘనంగా శాలువతో సన్మానించి మొక్కను ప్రజెంటేషన్ చేశారు అనంతరం డిప్యూటీ తాసిల్దారు సిహెచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ పిచ్చుక దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించినందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు అనంతరం మాట్లాడుతూ పర్యావరణంలో ప్రతి ప్రాణి స్వేచ్ఛగా జీవించే అధికారం ఉంది.వాటిని కాపాడే బృహత్తర కార్యక్రమం మానవాళిపై ఉంది రేడియేషన్ ప్రభావంతో సెల్ టవర్ల యొక్క ప్రభావం వలన కొన్ని జీవులు అంతరించి పోకుండా ఉండాలి కాబట్టి వాటిని కాపాడుకోవాలని అన్నారు అదేవిధంగా సెల్ తరంగాల వల్ల ఊర పిచ్చుకల కేంద్రనాడి వ్యవస్థపై సిగ్నల్ ప్రభావం పడి ఊర పిచ్చుకలు అంతరించిపోయే ప్రమాదం ఉందని ఊర పిచ్చుకలు ఇళ్లలోకి దూరి అద్దంలో తమ ప్రతిబింబాన్ని చూసుకొని నాన్న ఆంగామా చేస్తుంటే అమాయకత్వం అని మనం నమ్ముకున్నాం కానీ కోల్పోయిన సహచరులను తమ ప్రతిబింబంలో చూసుకొని పోరడేల్లుతున్నాయని గుర్తించలేకపోయాం మానవునితో సన్నిహితంగా ఉండే ఈ పక్షులే ఇంతటి ప్రమాదకర పరిస్థితిలో ఉంటే మిగిలిన పక్షులు సంగతి ఏమిటని అన్నారు నాగరిక ప్రవాహంలో మునుముందు కె కొట్టుకుపోతున్న మనం నేడు



వెనతిరిగి చూసుకుంటే కొన్ని పక్షులు మాయమయ్యే అని గుర్తించాము ఇకనైనా మేల్కొకపోతే తర్వాత మిగిలిన పక్షులు ప్రయోగశాలలో చూసుకోవాల్సి వస్తుందని అన్నారు మనమందరం తప్పకుండా పూర్వ పిచ్చుకల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేసి వాటిని ఆహారం ఇచ్చి వాటిని పరిరక్షించుకోవాలని అన్నారు కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మెరుగు భీష్మాచారి మండల అధ్యక్షులు డాక్టర్ వేణు ఉపాధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి క్యాత%శీ%.వెంకటేశ్వర్లు మెరుగు సారంగం క్యాతం.మల్లేశం తుమ్మ మధుకర్ అల్లం సతీష్ కే.భాగ్యలక్ష్మి మేరకు దేవకి మరియు వివేకానంద స్కూల్ అధ్యాపక బృందం

# విమల్ టాకీస్ లో సందడి చేసిన రజాకర్ మూవీ సినీ బృందం





**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 20 (అక్షరం న్యూస్):**

రజాకర్ సినిమా విజయవంతాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణ విమల్ టాకీస్ లో రజాకర్ మూవీ సినీ నటులు బృందం సందడి చేశారు. మొదట సిరిసిల్ల పట్టణం లోని రజాకర్లతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సినిమాలో నటించిన బలగం సహదేవ్, గిరి, సత్యనారాయణ, ఇంద్రజ, రాజు అర్జున్, రమణ, శివం, డైరెక్టర్ యాట సత్యనారాయణ, చిత్ర బృందం థియేటర్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ యాట సత్యనారాయణ, సినీనటి ఇంద్రజ మాట్లాడుతూ 50 కోట్లు ఖర్చుచేసి ఉన్నది ఉన్నట్టుగా కళ్ళకు కట్టినట్లుగా రెండు సంవత్సరాల నర కష్టపడి సినిమా తీశారని అన్నారు. గత చరిత్రను గుర్తుచేసే ఇలాంటి సినిమాలను ప్రేక్షకులు అభిమానులు ఆదరించి విజయవంతం చేయాలని అన్నారు. రజాకర్ సినిమా మత తత్వం సినిమా కాదని ఏ రాజకీయ పార్టీని ఉద్దేశించి తీసిన సినిమా కాదని పార్టీలకు అతీతంగా గత చరిత్ర గుర్తుచేసే సినిమా అని గుర్తు చేశారు. ఈ చిత్రాన్ని బంధు మిత్రులు కుటుంబ సభ్యులు కలిసి చూసి విజయవంతం అయ్యే విధంగా పాత్రికేయులు కృషి చేయాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళ కౌన్సిలర్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 20 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణ మున్సిపల్ మహిళా కౌన్సిలర్ జాగీరి శైలజ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే. బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శైలజ, శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, వైద్య శివప్రసాద్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# వైరు తెగి కరెంట్ షాక్ తో రైతు మృతి గ్రామంలో విషాద ఛాయలు

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 20(అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో మంగళవారం రాత్రి విపరీతంగా గాలి రావడం వల్ల ఎల్ టి లైన్ కరెంటు వైరు తెగి పడిపోయింది ఆ సంగతి గమనించిన కొంతమంది రైతులు కరెంటు అధికారులకు సమాచారం అందించారు వెంటనే అధికారులు వచ్చేలోపు అది గమనించక వెళ్లి రైతు మృతి స్థానిక వివరాలకు వెళ్తే కనగర్తి గ్రామానికి చెందిన గుండారం రాజయ్య వయసు 68 రోజువారీగా తన వరి పొలానికి నీరు పెట్టేందుకు వెళుతున్న తరుణంలో రాత్రి తెగిపడిన వైరు గమనించకపోవడంతో తెగిపోయిన వైరు తగిలి రైతు అక్కడికక్కడే మృతి చెందాడు అంతసేపు అందరితో చలారిగా తిరిగిన రైతు ఒకటేసారి ఇక్కడ జీవిగా కనబడడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మండేనయ్యారు మాయదారి కరెంటు మా కుటుంబానికి శాపంగా మారిందని కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి మరియు సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాలను మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ సుబ్బారెడ్డి ఎస్సై అశోక్ రెడ్డి తెలియజేశార

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.



**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 20 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ కమీషనరేట్ రూరల్ డివిజన్ లో గల ఎల్.ఎం.డి పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి ఆకస్మిక తనిఖీ చేసారు.పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.రానున్న లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు.పోలీస్ అధికారులంతా నిజాయితీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లతో పాటుగా గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గొడవల ఆధారంగా బాధ్యులను గుర్తించి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.ఇప్పటికే బైండోవర్ కాబడి గడువు ముగిసిన వారిని తిరిగి బైండ్ ఓవర్ చేయాలన్నారు.సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత పోస్టులు పెట్టేవారిని సైతం గుర్తించి వారిని కూడా బైండ్ ఓవర్ చేయాలన్నారు.స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు.పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు.అధికారులంతా సమిష్టిగా పనిచేసి ఎన్నికలు ప్రశాంతగా ముగిసేలా కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమం లో తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్ స్వామి, ఎల్ ఎం డి ఎస్సై చేరాలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం జిల్లా డైరెక్టర్గా చెట్ల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 20 (అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చెట్ల శ్రీనివాస్ ముదిరాజ్ జిల్లా ముదిరాజ్ సంఘం డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు ఈ సందర్భంగా చిట్ల శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కొలిపాక నరసయ్య మరియు కొలిపాక శ్రీనివాస్ కు నా తోటి సహచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ముదిరాజ్ సంఘాల అభివృద్ధి కోసం తప్పకుండా నా వంతు నేను కృషి చేస్తానని వారికి ఎలాంటి సమస్య వచ్చిన వెన్నంటి ఉండి సమస్య పరిష్కరించే దిశకు తీసుకు వెళ్తానని ప్రతి సంఘ సభ్యులకు సహకరిస్తూ చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతి విషయాన్ని జిల్లా స్థాయి అధ్యక్షుల వారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చిట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు

# బేకరీ ఓపెనింగ్ వైస్ ఎంపీపీని ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మె ల్యే దాసరి



**ఓదెల /పెద్దపల్లి మార్చి 20 (అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రమేష్ బేకరీ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అనంతరం నూతనంగా ఎన్నికైన వైస్ ఎంపీపీ జీల తిరుపతి ని ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు నాయకులకు ఎప్పుడు అందుబాటులో ఉండి ఈ సమస్య వచ్చిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఎవ్వరూ ఆ ధైర్యపడవద్దని మళ్లీ పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడు అయితేనే మళ్లీ పూర్వ వైభవం సాధించుకోగలుగుతామని మొక్కవోని ధైర్యంతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు డాక్టర్ సతీష్ శ్రీకాంత్ గౌడ్ చింతమొగిలి వెంకటస్వామి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ బోడ కుంటి కుమార్ తీర్థాల కుమార్ మాజీ సింగిల్ విండో చేర్మెన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తోపాటు మార్క రవి కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు



# నూతన వస్త్రాలయాన్ని ప్రారంభించిన బీపీ నాయక్





**ఖమ్మం/ వైరా మార్చి 20 (అక్షరంన్యూస్)**

బోనకల్ : స్థానిక మండల కేంద్రంలో జగ్గయ్యపేట రోడ్డు సమీపంలో శ్రీ భవాని టైలరింగ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వస్త్రాలయాన్ని కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్, బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మగ్గం వర్క్ నైపుణ్యంతో తయారు చేయబడ్డ సరికొత్త వస్త్రాలను మహిళలందరికీ అందుబాటులో తీసుకురావడం శుభ పరిణామమని, ఆసక్తిగల మహిళలకు ఈ నైపుణ్యాన్ని అందించాలని వారి అభిలాష గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీ భవాని టైలరింగ్ నిర్వాహకులు మరీదు ఉపేందర్ మరియు వారి బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్, సూర్య, గోపి, దుర్గా,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడడం అందరి బాధ్యత, ఉరపిచుకలను కాపాడుకుందాం - డాక్టర్ అనితా రెడ్డి





**హన్మకొండ జిల్లా /నక్కలగుట్ట /అక్షరం న్యూస్ :మార్చి 20**

తేదీని ప్రపంచ పిచ్చుకల దినోత్సవం ప్రకృతి పర్యావరణ ప్రేమికురాలు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి గత ఇరవై సంవత్సరాలుగా పర్యా వరణ పరిరక్షణకు ఎన్నో కార్యక్ర మాలు నిర్వహించారు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ రోజు కూడా పిల్లలకు పెద్దలకు అవగాహన కల్పించడమేకాక వేసవిలో పిచకలు పక్షుల దాహార్తి తీర్చడానికి మానవత్వంతో ఇంటిలో పెరడు, పిట్ట గోడలు, డాబాల మీద నీటి ముంతలు ఏర్పాటు చేయమని ప్రజలకు అవగాహన కల్పించడమే కాక నీటి ముంతలు ఉచితంగా అందించారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ నిజానికి ఈ కాంక్రీటుయుగంలో ఉరపిచుకలు అంతరించి పోతున్నాయని వాటిని పరిరక్షించు కోవడం మన బాద్యత అని ప్రభుత్వం సైతం దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు అడవులను కాపాడడం, చెట్లు పెంచడం, రేడి యేషన్తో కూడిన వస్తువుల వాడకం తగ్గించడం, నీటి తొట్లను, ఆహారపు గింజలు ఏర్పాటు చేయడం వంటివి చేయాలని ప్రకృతిని మనం కాపా డితే ప్రకృతి మనల్ని కాపాడు తుందని భవిష్యత్ తరాలకు అందించాల్సినవి కార్లు, బంగలాలు , బంగారం కాదని పకృతి ని కాపాడి స్వచ్ఛమైన గాలి నీరు, స్వచ్ఛమైన ప్రకృతి ని ఆస్తి గా అందించాలని చిన్నతనం నుండే పిల్లలకు ప్రకృతి యొక్క గొప్పదనం, అవసరం తెలియజేయాలని, ప్రకృతి పట్ల ప్రేమని, ప్రకృతితో మమేకం అయ్యే విధంగా పిల్లలను పెంచాలని అన్నారు, మనషులలాగానే పశుపక్షాదులకు జీవించే హక్కు ఉందని వాటిని స్వేచ్ఛగా బతక నీయాలని అంతరించి పోతున్న ఉర పిచ్చులను సమిష్టి కృషి తో కాపాడు కుందాం అని పిలుపునిచ్చారు,తన ఇంటి ఆవరణలో వందల కొలది చెట్లు నాటి నీటి తొట్లను,ఆహారపు చిప్పలను ఏర్పాటు చేసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు డాక్టర్ అనితా రెడ్డి , పబ్లిక్ గార్డెన్ వాకర్స్ కు, వివిధ కాలనీ వాసులకు సైతం అవగాహన కల్పించారు, ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా ఈరోజు పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక" కార్యక్రమంలోను పాల్గొనడం జరిగింది.

# గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి....

## - బీఆర్ఎస్ నాయకులు రావుల రవిచందర్‌రెడ్డి...

**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 20/అక్షరం న్యూస్:-**

గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని బొడ్రాయి 12వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్,బీఆర్ఎస్ నాయకులు రావుల రవిచందర్‌రెడ్డి అన్నారు.కేసముద్రం మండలం తాళ్లపూసల్లి గ్రామంలో బుధవారం గ్రామదేవత బొడ్రాయి 12వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.గ్రామ ప్రజలందరూ బొడ్రాయికి బిందెలతో నీళ్లు తెచ్చి ఆరబోశారు.అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బొడ్రాయి నిర్వహణకు సహకరించిన దాత,బీఆర్ఎస్ నాయకులు రావుల రవిచందర్‌రెడ్డి మాట్లాడారు. గ్రావు ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమన్నారు.గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో కలిసి మెలసి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు నరేటి సత్తయ్య,గొడిశాల వెంకన్న,నరేటి కొమురయ్య,బండి వెంకన్న,శీలం రాములు,కాలేరు వెంకన్న,గొర్రె వెంకన్న,కాలేరు మురళి తదితరుల పాల్గొన్నారు....



## డాక్టర్.సి. నారాయణ దశదినకర్మలో పాల్గొన్న మాజీ శాసన మండలి సభ్యులు కర్నె ప్రభాకర్



**మునుగోడు మార్చి 20:**
సంస్థాన్ రాయపురం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్,, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు సికిలమెటర్ల శ్రీహరి తండ్రి డాక్టర్ నారాయణ దశదినకర్మలో బుధవారం మాజీ శాసనమండలి సభ్యులు కర్ణె ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, హాజరై నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భగత్, కొండగిరి గౌడ్, కర్నె అరవింద్, తెలంగాణ బిక్షం, పానుగోటి అంజన్రావు, గుండమల్ల సతీష్ కుమార్, శ్రీరాముల నరసింహ ఘనం నరసింహ, సోమనబోయిన కృష్ణ కుమార్, వీరమల్ల జంగయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, వీరమల్ల కార్తీక్ గౌడ్, రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అంజమ్మ, చిలువేరు జంగయ్య, ఉప్పల శ్రీనివాస్, విడం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు సన్మానం



**ఆర్మూర్, మార్చి 20:**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. ప్రీతంకు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దేగాం ప్రమోద్ పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. హైదరాబాద్ లోని ప్రీతం స్వగృహంలో బుధవారం కలిశారు. ఆలూర్ మండలం దేగాం కు చెందిన ప్రమోద్ కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా ఉన్నారు. ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా నున్న ప్రీతంతో కలిసి ప్రమోద్ పనిచేశారు. ప్రీతంకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## మామిడిపల్లిలో పోషణపక్షం



**ఆర్మూర్, మార్చి 20:**
ఆర్మూర్ పట్టణం మామిడిపల్లి నాలుగు, ఐదు అంగన్వాడి కేంద్రాలలో పోషణపక్షం వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలకు అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం గురించి వివరించారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు అందిస్తున్న ప్రీస్కూల్ విద్య గురించి చెప్పారు. ఈ వయసు పిల్లలను తప్పకుండా ప్రీ స్కూల్ కి పంపించాలని కోరారు. ప్రీ స్కూల్ కి సంబంధించిన పుస్తకాల గురించి తల్లులకు అవగాహన కల్పించి వారికి అభివృద్ధి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు సంగీత, రజిని పాల్గొన్నారు.

## డాక్టర్ పాటిబండ్ల రామ్మోహనరావు కు నాగసూరి గౌరమ్మ సంజీవయ్య స్మారక పురస్కారం..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
2022 సంవత్సరానికి గాను జనరంజక విజ్ఞానం అంశము క్రింద నాగసూరి గౌరమ్మ సంజీవయ్య స్మారక పురస్కారం జనవిజ్ఞాన వేదిక జాతీయ గౌరవాధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల రామ్మోహనరావు కు దక్కింది. బుధవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో కీర్తి పురస్కార ప్రదానోత్సవం లో విశ్వవిద్యాలయం ఉప కులపతి కిషన్ రావు, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందజెసారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు జేవీవీ నాయకులు వారికి జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కోయేడి నర్సింలు, నర్రా రామారావు, ప్రసాదరావు, డా.సూరి,.వెంకట మల్లయ్య, రామకృష్ణ,.నగేశ్వేర్ రావు, విజయ ఆనంద్ రావు లు అభినందించారు.



## కలెక్టరేట్లో మీడియా సెంటర్‌ని ప్రారంభించిన కలెక్టర్



**జనగామ,ప్రతినిధి,మార్చి(20)**
పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలు వడిననేపథ్యంలో కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి)ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మీడియా కోసంఅందుబాటులోఉన్నసదుపాయాలను, ఎం.సి.ఎం.సి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్అండ్ఎలక్ట్రానిక్ మీడియాకు అందిం చాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టి ఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఎంసి.ఎంసి ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించ డం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకట నలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడంజరుగుతుందనితెలిపారు. శాటిలైట్ ఛానల్ లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, ఈపేపర్ లో ప్రకటనలు, బల్క్ ఎస్.ఎం.ఎస్, వాయిస్ మెసేజ్ లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహారాజకీయ ప్రకటనలను ఎం.సి.ఎం.సి నుంచి ముందస్తుఅనుమతిపొందినతర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈసందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకుమీడియా సహకారం అందించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ జిల్లాపౌర సంబం ధాల అధికారిని బండి పల్లవి, అడిషనల్ పౌరసంబంధాల అధికారి కె.శ్రీనివాస రావు, ఎం.సి.ఎం.సి బృందసభ్యులు శ్రీధర్ సురు నేని, కన్న పరశురాములు, మణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులు, వడగండ్ల వానలు..

### రూ.100 కోట్ల విలువైన పంట నష్టం

**సోమవారం వరకే 50 వేల ఎకరాల్లో పలు పంటలు ధ్వంసం**
**సర్కారేదీ.. సాయమేదీ..?**



హైదరాబాద్,: ఇప్పటికే కరువుతో అల్లాడుతున్న రైతులను అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుంచి మొదలైన ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన అకాల వర్షాలు 50 వేల ఎకరాల్లో పంటలను ధ్వంసం చేశాయి. ధ్వంసమైన పంటల విలువ రూ.100 కోట్లకుపైగా ఉంటుందని వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. బలమైన ఈదురు గాలులతో వరి పైరు, మొక్కజొన్న నేలకొరుగుతుంటే.. వడగండ్లతో వరి గొలుసులు, మామిడి పూత, కాయలు రాలిపోతున్నాయి. ఓ వైపు కరువు, మరోవైపు వడగండ్లతో రైతులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పంటలను కాపాడుకునే దిక్కులేక రోదిస్తున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై వ్యవసాయశాఖ ఆరా తీసింది.

శనివారం నుంచి సోమవారం వరకు కురిసిన వానలకు సుమారు 50 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు ప్రాథమికంగా అంచనా వేసినట్టు తెలిసింది. మంగళవారం కూడా సిద్దిపేట, సిరిసిల్లతోపాటు ఇతర జిల్లాల్లోనూ భారీగా వడగండ్ల వానలు పడ్డాయి. పంట నష్టం మరింత పెరిగే అవకాశం ఉన్నది. ముఖ్యంగా నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, సిరిసిల్ల, సిద్దిపేట, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో భారీగా పంటలు దెబ్బతిన్నట్టు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. దెబ్బతిన్న పంటల్లో వరి 30 వేల ఎకరాలు ఉండగా మామిడి, ఇతర కూరగాయలు, ఉద్యాన పంటలు కలిపి మరో 20 వేల ఎకరాల వరకు ఉండొచ్చని అంచనా వేశారు. ఇక 50 వేల ఎకరాల్లో పంట నష్టం జరగ్గా.. దీని విలువ రూ.100 కోట్లకుపైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. వరి, మక్కజొన్న, ఇతర ఉద్యాన పంటలకు రైతులు పెట్టిన పెట్టుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేశారు.

ప్రభుత్వ భరోసా కరువు
అకాల వర్షాలతో పుట్టెడు దు:ఖంలో ఉన్న రైతులకు ప్రభుత్వం నుంచి భరోసా కరువైంది. పంట నష్టపోయిన రైతులను కనీసం పరామర్శించే దిక్కు లేకుండా పోయింది. మంత్రులుగానీ ఎమ్మెల్యేలుగానీ రైతులను పరామర్శించిన పాపానపోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిరుడు మార్చి, ఏప్రిల్ నెలలో ఇదే మాదిరిగా వడగండ్ల వర్షాలు కురిశాయి. మార్చి వర్షాలకు 1.51 లక్షల ఎకరాల్లో, ఏప్రిల్ వర్షాలకు 3.04 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. అప్పటి సీఎం కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా కల్పించారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి అక్కడికక్కడే నష్టపరిహారాన్ని ప్రకటించారు. ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారాన్ని అందించాలని ఆదేశించారు.

ఇందుకోసం రూ.456 కోట్లు విడుదల చేసిన అప్పటి ప్రభుత్వం.. రైతులకు పరిహారాన్ని అందించి కష్టకాలంలో అండగా నిలిచింది. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఆ పరామర్శలకు, భరోసాకు నోచుకోవడం లేదు. అయితే, పంటనష్టం పూర్తిగా అంచనా వేసిన తర్వాత పరిహారం ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. గతంలో మాదిరిగానే ఎకరాకు రూ.10 వేలు ఇవ్వాలని భావిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పరిహారాన్ని ప్రకటించొచ్చా లేక ఎన్నికల సంఘం అనుమతి తీసుకోవాల్సి ఉంటుందా అనే అంశంపై చర్చిస్తునట్టు తెలిసింది. అయితే, దీనిపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి గానీ, వ్యవసాయశాఖ నుంచి ఎలాంటి ప్రకటనలు వెలువడలేదు.

రైతులూ జాగ్రత్తగా ఉండండి: మంత్రి తుమ్మల
మరో మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. ఇప్పటికే రెండు మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నట్టు తెలిసిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతుల జాగ్రత్తగా ఉండాలని కోరారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, వర్షాల సమయంలో రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. మార్కెట్‌కు తీసుకొచ్చిన పంటలు వర్షాలకు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతపు వేడుకలు

ఖమ్మ మార్చి 20
పోషక విలువలు నెల నెల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం కోసం పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని లైన్స్ క్లబ్ వైస్ డిస్టిక్ గవర్నర్ %××% నంబూరు మధుసూదన్ రావు అన్నారు. లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు సామూహిక శ్రీమంతం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడినారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు మాట్లాడుతూ వైరా మరియు కొనిజర్ల సెక్టార్లలోని అంగన్వాడి కేంద్రాల్లోని 27 మంది గర్భిణీలకు 20 వేల రూపాయలు విలువచేసే చీర మరియు శ్రీమంతపుకిట్టును అందజేస్తూ సామూహికంగా శ్రీమంతం వేడుకలు నిర్వహించినామని ఆయన తెలిపినారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ కమల ప్రియ, అదనపు సిడిపిఓ ఉషారాణి, హెల్త్ హెల్త్ సెంటర్ హెడ్ నర్స్ రాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణీలు పరీక్షలు చేయించుకుంటూ అందుకు సంబంధించిన మందులు వాడాలని అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేసే పోషణ పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని పుట్టే పిల్లలకు ఆరోగ్యంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు నియమాలను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అవసరమైన సందర్భాల్లో కేంద్రాలను సందర్శించాలని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో



క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, నంబూరు విజయ రాణి కన్యదారి హనుమాయమ్మ బండారు సరిత సత్యవతి కొమిరిశెట్టి శ్రీధర్ చింతోజు నాగేశ్వరరావు సీత, నీరజ పది మల పుష్పలత ఏపూరి రాజారావు, గద్వాల్ రవీందర్ కొమిరిశెట్టి శ్రీధర్, పుష్పావతి, కొల్లా రాంబాబు, కట్ల సురేష్, తాడికొండ రాము, పులి కృష్ణార్జునరావ్, అంగన్వాడి సిబ్బంది చెరుకూరు వాసవి, శారద దయామని, అరుణ తదితరులు పాల్గొని గర్భిణీలకు ఆశీస్సులు అందజేసినారు.

## ఎల్ వో సి పత్రాలు అందజేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**శివంపేట మార్చి 20**
శివంపెట్ మండలం వేంక్యా తాండ కు చెందిన బానోత్ ప్రకాష్ చిన్న పాప. అత్యవసర చికిత్స నిమిత్తం రూపాయలు150.000 లక్ష యాభై వేల రూపాయల ఎల్ఓసి లెటర్ ను నర్సాపూర్ శాసనసభ్యులు శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో.ఎంపీపీ కల్లూరి హరికృష్ణ. చంద్ర గౌడ్.దొంతిరెడ్డి.సంతోష్ రెడ్డి. పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి. వేణుగోపాల్ రెడ్డి.మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి లాయక్. ఎంపీటీసీలు తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## మొబైల్ షాప్‌లో చోరీ



**: ఖమ్మం మార్చి 20**
వైరా ఎసిపి కార్యాలయం సమీపంలో దక్షు మొబైల్ షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు మొబైల్ షాప్ లో ఉన్న సెల్ ఫోన్లు మొబైల్ మెటీరియల్ 20 వేల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు వాటి విలువ లక్ష రూపాయల ఉంటుందని షాపు నిర్వాహకులు తెలిపారు
బ్రాహ్మణపల్లి కాలనీకి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి మొబైల్ షాప్ ఇంటర్నెట్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు గత అర్ధరాత్రి సమయంలో షాపు ఎనక భాగంలోని డోర్ ను పగలగొట్టి మొబైల్ షాపులో చోరీ చేశారని పోలీసులు తెలిపారు చోరీ విషయమై స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ వంశీ కృష్ణ భాగ్యరాజు వేలిముద్ర నిపుణులకు సమాచారం అందించారు చోరీ జరిగిన మొబైల్ షాప్ ను వేలిముద్ర నిపుణులు పరిశీలించి షాప్ కౌంటర్ డోర్ వద్ద వేలిముద్రలను సేకరించారు చోరీ సంఘటనపై %ా×% కేసు నమోదు చేశారు

## 22 న మూల్యాంకన విధులు అందరూ పాల్గొనాలి..

### జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇంటర్ మూల్యాంకన కేంద్రంలో బోటనీ, జూవాలజీ, హిస్టరీ జవాబు పత్రాల మూల్యాంకన విధులు 24వ తేదీ బదులు 22వ తేదీ శుక్రవారం నుండి ముందస్తుగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ తెలిపారు. ఇదివరకు నిర్ణయించిన విధంగా ఈ నెల 22వ తేదీన కామర్స్, కెమిస్ట్రీ జవాబు పత్రాల మూల్యాంకనం కూడా 22వ తేదీనే ప్రారంభమవుతుందని తెలియజేశారు. హిస్టరీ, బాటని, జువాలజీ సబ్జెక్టులు 24వ తేదీకి బదులు 22వ తేదీన మూల్యాంకనం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఈ మూల్యాంకనంలో పాల్గొనాల్సిన అధ్యాపకులకు ఇదివరకే ఆయా కళాశాలల లాగిన్లలో నియామక పత్రాలను ఇంటర్ బోర్డు నిక్షిప్తం చేసిందని తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లు, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో, కేజీబీవీ కళాశాలల లో, మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో, బిసి రెసిడెన్షియల్ కళాశాలలో ఇతర అన్ని జూనియర్ కళాశాలలో వెంటనే ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు పైన తెలియజేసిన సబ్జెక్టుల మూల్యాంకన విధులు కేటాయించబడిన అధ్యాపకులను తమ విధుల నుండి 21 వ తేదీనే రిలీవ్ చేసి మూల్యాంకన కేంద్రంలో పాల్గొనేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూల్యాంకన విధులకు అధ్యాపకులను రిలీవ్ చేయని ప్రిన్సిపాల్ ల పై, రిలీవ్ చేసినా విధులలో పాల్గొనని అధ్యాపకులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడానికి ఇంటర్ బోర్డు సిద్ధంగా ఉందని రఘురాజ్ తెలియజేశారు. అధ్యాపకులు అందరూ తమకు కేటాయించిన మూల్యాంకన సబ్జెక్టుల లో శుక్రవారం రిపోర్టు చేయాలని ఆదేశించారు. మూల్యాంకనం విధులలో పాల్గొనని అధ్యాపకుల విషయంలో ఇంటర్ బోర్డు గతంలో జరిమానాలు విధించిన విషయం తెలిసిందేనని మూల్యాంకన విధులు కేటాయించబడిన అధ్యాపకులు తప్పనిసరిగా విధుల్లో పాల్గొనాలని ఆదేశించారు.

## మోడల్ కోడ్ కండక్ట్ నిబంధనలను ఖచ్చితంగా అమలుపరచాలి.

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**,జనగామ,ప్రతినిధి,మార్చి(20)**
:పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించు కుని మోడల్ కోడ్ఆఫ్ కండక్ట్ నిబంధనలను కఠినంగా అమలు పరచాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికా రులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరంలోపార్లమెంట్ ఎన్ని కలను పురస్కరించుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్లోభాగంగా,ఎఫ్ఎస్.టి.,ఎస్.ఎస్.టి.,వి.ఎస్.టి. టీమ్ ల నిర్వహణ తీరును కలెక్టర్ సమీక్షించారు.ముందుగా ఎన్నికల విధులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించి అధికారులకు అవగాహనకల్పించారు.అనం తరం జిల్లాఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లా డుతూ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై పూర్తి స్థాయిలో అవగాహన పొందితేనే కఠినంగా అమలుపరచగలుగుతామన్నారు.ఫ్లైయింగ్ సర్వలేన్స్, స్టాటిస్టికల్ సర్వలేన్స్, వీడియో సర్వలేన్స్ బృందాల పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలన్నారు.ఒకరోజులో24/7గా3విడతలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయపాలన తప్పనిసరిగా పాటించాల న్నారు.సి-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి రిజిస్టర్ లో నమోదు చేస్తూచర్యలు తీసుకోవాలన్నారు.డబ్బు, మద్యం పంపిణీ అవుతున్నట్లు,అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించుకున్న తర్వాతనే వారిపై కఠినతరంగా వ్యవహరిస్తూ ఎఫ్.ఐ. ఆర్. బుక్ చేయాలన్నారు.ఎన్నికలలో ప్రతి ఒక్కటీ సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరగాల న్నారు.ఎన్నికల విధులలో నిర్లక్ష్యం తగదని, ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు.
ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ, ఘన్పూర్ (స్టేషన్) ఆర్డీఓ లు కొమరయ్య, వెంకన్న , జడ్పి సి.ఈ.ఓ. అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ.రవీందర్, ఎలక్షన్ పర్యవేక్షకుడు శ్రీనివాసరావు ఈ.డి.ఎం.దుర్గా రావు, ఎఫ్.ఎస్టీ, ఎస్.ఎస్టీ, వి.ఎస్టీ బృందాల అధికారులు పాల్గొన్నారు.




## సీపీఐ నారాయణకు ప్రమాదం..!

రెండు వారాలు విశ్రాంతి..!!



**హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్)**
సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ప్రమాదానికి గురయ్యారు. ఈ నెల 16వ తేదీన ఓ వివాహ వేడుకకు హాజరైన నారాయణ వేదిక ఎక్కబోతుండగా.. కాలు జారిపడ్డారు. నొప్పిగా లేకపోవడంతో ఆయన పెద్దగా పట్టించుకోలేదు. వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించి, ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్రమంగా నొప్పి ఎక్కువ కావడంతో నారాయణ వైద్యుల్ని సంప్రదించారు. దీంతో ఆయనకు పరీక్షలు నిర్వహించగా, గాయపడినట్లు తేలింది. నారాయణకు రిబ్ ఎముక విరిగిందని, రెండు వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు సమాచారం.

## ప్రాణం తీసిన చేపల వేట.. చెరువులో పడి ఇద్దరు మృతి



**రంగారెడ్డి, మార్చి 20 (అక్షరం న్యూస్)**
రంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో చేపల వేటకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ఈ విషాదకర సంఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మక్తగూడలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కిష్టయ్య, వెంకటేష్ అనే ఇద్దరు వ్యక్తులు చేపలు పట్టేందుకు చెరువద్దకు వెళ్లారు.ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కిష్టయ్య, వెంకటేష్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్టూడెంట్స్‌కి గుడ్ న్యూస్

ఉచిత డిగ్రీతో పాటు ఉద్యోగం ఆఫర్



**హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్)**
తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల (టీఎంఆర్ఈఐఎస్)కు చెందిన ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా డిగ్రీ కోర్సుతో పాటు ఉద్యోగం ఇవ్వనున్నట్లు కార్యదర్శి ఆయేషా ఖాన్ తెలిపారు. టీఎంఆర్ఈఐఎస్, ఎంఎస్ఎన్ లేబరేటరీస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఫార్మా టెక్నాలజీ, ఎంఎల్టి బ్రిడ్జి కోర్సు ద్వారా 2023లో ఇంటర్ పాసైన లేదా మార్చి 2024లో రాయనున్న అభ్యర్థులు అర్హులు. 55శాతం ఉత్తీర్ణతా మార్కులు కలిగి ఉన్న 20 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులుగా తెలిపారు.
క్యాంపస్ సెలక్షన్స్..
ఈ నెల 21న టీఎంఆర్జే కరీంనగర్ బాలికలు-2, కరీంనగర్ బస్టాండ్ సమీపంలో, 22న టీఎంఆర్ వొకేషనల్ జూనియర్ కాలేజీ నిజామాబాద్ బాలురు-4, నిజామాబాద్ ధర్మారం, 23న టీఎంఆర్ జూనియర్ కాలేజీ నిర్మల్ బాలురు-1, ఆర్టీఓ కార్యాలయం చించోలి సమీపంలో గల కేంద్రాల వద్ద క్యాంపస్ సెలక్షన్ జరగనుంది. ఎంపికైన విద్యార్థులకు రూ.11వేల నెలసరి జీతం, తొలి రెండు సంవత్సరాలు రాయితీతో కూడిన వసతి సౌకర్యం, ఉచిత రవాణ సదుపాయం, తొలి రోజు నుంచి కంపనీ చట్టాలకు అనుగుణంగా అభ్యర్థులు ఉండటంతో పాటు, ఎంపకైన అభ్యర్థులతో పాటు కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ సౌకర్యం ఉంటుందని తెలిపారు.

## మంచిర్యాల ఆర్డీవో కార్యాలయం జప్తు

**మంచిర్యాల మార్చి 20 (అక్షరం న్యూస్)**
మంచిర్యాల ఆర్డీవో కార్యాలయాన్ని జప్తు చేయాలని మంచిర్యాల జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. 40 ఏండ్లుగా ఓ మహిళ న్యాయ పోరాటం చేస్తున్నా పట్టించుకోకపోవడంతో ఈ తీర్పు వెలువరించింది. దీంతో జప్తు ఆపేందుకు జిల్లా యంత్రాంగం రంగంలోకి దిగింది.వివరాలలోకి వెళితే జిల్లాలోని కోటపల్లి మండలం పారుపల్లి గ్రామ శివారులోని 478, 480 సర్వే నెంబర్లలోని అజ్మీరా బేగం కు చెందిన 23 ఎకరాల 27 సెంట్ల భూమిని ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వకుండా అధికారులు 1984లో స్వాధీనం చేసుకున్నారు. దీంతో తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోర్టును ఆశ్రయించారు. 40 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయినా ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. అధికారుల నుండి ఎలాంటి సమాధానం లేకపోవడంతో కార్యాలయాలన్ని జప్తు చేయాలని కోర్టు ఆదేశాల జారీ చేసింది. ఈ నేపథ్యంలో జప్తుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది..



# ఆశపడితే భంగపాటు!

### ఇప్పటి వరకు 71వేల మంది డిపాజిట్లు గల్లంతు

**హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్)**
ఎన్నికలలో పోటీ చేయడం ఓ సవాల్. పేరుతోపాటు పరువు ప్రతిష్టకు సంబంధించిన విషయం కూడా. ఓటమి కూడా గెలుపులాగే ఉండాలని అందరూ కోరుకుంటారు. గట్టి పోటీ ఇచ్చాడు.. గెలిచి ఓడాడు..అని నలుగురూ అనుకునేలా పోటీ ఇవ్వాలని బరిలోకి దిగిన ప్రతి ఒక్కరూ కోరుకునే సంగతి. ఎన్నికల పోటీలో గౌరవానికి కనిష్ట కొలమానం డిపాజిట్ దక్కించుకోవడం. గెలిచిన అభ్యర్థికి పోలైన ఓట్లలో నిర్దిష్ట శాతం ఓట్లను పొందగలిగితే రాజకీయాల్లో పరువు నిలుపుకున్నట్లుగానే భావిస్తారు. ముందుగా ఎన్నికల్లో పోటీ చేయాలంటే సదరు అభ్యర్థి నామినేషన్ పత్రం దాఖలు చేయాలి. దానితోపాటే సెక్యూరిటీ డిపాజిట్ (నగదు మొత్తం) కట్టాలి. ఇది సాధారణ మొత్తం కావడంతో చాలా మంది సరదాగా కూడా పోటీ చేస్తుంటారు.

లోక్‌సభకు పోటీపడే వారి సంఖ్య ఎక్కువే..
దేశవ్యాప్త ఎన్నికలైన లోక్‌సభ పోలింగ్‌లో ఇలాంటి వారి సంఖ్య భారీగానే ఉంటుంది. వీరిలో చాలా మందికి డిపాజిట్ కూడా దక్కదు. భారతదేశ ఎన్నికల చరిత్రలో (లోక్‌సభ ఎన్నికలు) ఇలా డిపాజిట్లు కోల్పోయిన వారి సంఖ్య 71,000 మంది ఉన్నారంట. గెలిచిన అభ్యర్థిలో ఆరో వంతు ఓట్లు పడితేనే ఓడిన అభ్యర్థికి డిపాజిట్ వాపస్ ఇస్తారు. కానీ ఒకవేళ ఆరో వంత ఓట్లు పోలవ్వకుంటే, ఆ అభ్యర్థి డిపాజిట్ గల్లంతైనట్టే. లోక్‌సభ ఎన్నికల చరిత్రను పరిశీలిస్తే, జాతీయ పార్టీలకు చెందిన నేతలు తమ డిపాజిట్‌ను ఎక్కువ శాతం దక్కించుకోగలిగారని అసోసియేట్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్ (ఏడీఆర్) ట్రస్టీ సభ్యుడు జగదీప్ చోకర్ తెలిపారు.
2019 ఎన్నికల్లో సుమారు 85 శాతం మంది అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు. పోలైన ఓట్లలో ఆరోవంతు ఓట్లు రాకుంటే అప్పుడు ఆ డిపాజిట్ అమౌంట్‌ను ప్రభుత్వ ట్రెజరీకి మళ్లిస్తారు.
ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా తొలి లోక్‌సభ ఎన్నికల నుంచి 91,160 అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేశారు. దాంట్లో 71,246 మంది తమ సెక్యూర్టీ



డిపాజిట్‌ను కోల్పోయారు. ఆ సంఖ్య 78 శాతం ఉన్నట్లు ఈసీ డేటా ద్వారా తెలుస్తోంది.
1951లో జనరల్ అభ్యర్థులకు రూ.500, ఎస్సీ, ఎస్టీలకు రూ.250 సెక్యూర్టీ డిపాజిట్ ఉండేది. ప్రస్తుతం ఈ మొత్తాన్ని 25 వేలు, రూ.12,500కు పెంచారు.
2019 లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులు అత్యధికంగా డిపాజిట్లు కోల్పోయారు. 383 మంది అభ్యర్థుల్లో 345 మందికి డిపాజిట్ దక్కలేదు. ఆ తర్వాత జాబితాలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది. ఆ పార్టీ తరపు 421 మంది పోటీ చేయగా, దాంట్లో 148 మందికి డిపాజిట్ రాలేదు.
1951-52 లోక్‌సభ ఎన్నికల్లో 40 శాతం మంది డిపాజిట్ కోల్పోయారు. 1874 మంది అభ్యర్థులు పోటీపడితే దాంట్లో 745 మందికి డిపాజిట్ దక్కలేదు. అయితే ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఈ ట్రెండ్ పెరిగింది.
1996లో జరిగిన 11వ లోక్‌సభ ఎన్నికల్లో 13952 మంది అభ్యర్థులు పోటీపడగా, దాంట్లో 12,688 మందికి డిపాజిట్ రాలేదు.

# ప్రాజెక్టు కోసం పక్కా ప్రణాళిక



### కోడ్ ముగియగానే మరాఠాలతో చర్చలు

**హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్)**
ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయాలు మారుతున్నాయే కానీ కొత్తగా తలపెట్టిన ప్రాజెక్టులు ముందుకు కదలక పోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. మహారాష్ట్ర తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టుగా నాడు తలపెట్టిన లెండి మధ్య తరహా ప్రాజెక్టు నిర్మాణం కోసం నీటిపారుదల శాఖ అంచనావ్యయాలను సిద్ధం చేసింది. ఎన్నికల కోడ్ ముగియగానే మహారాష్ట్ర తో చర్చలు జరిపి ప్రాజెక్టును నిర్మించేందుకు రాష్ట్ర నీటి పారుదల శాఖ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లుతోంది.

సస్యశ్యామలం కానున్న కల్లోలిత ప్రాంతాలు
ప్రాజెక్టు పూర్తి అయితే.. కల్లోలిత ప్రాంతాలను సస్యశ్యామలం చేసి యువతను తీవ్రవాదం వైపు నుంచి మళ్లించేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. కాగా, మహారాష్ట్ర, ఏపీ సరిహద్దుల్లో నిర్మాణం తలపెట్టిన ఈ లెండి ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి. 2003లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని 18నవంబర్ 2003లో 49 వేల ఎకరాలకు సాగునీటి ప్రతిపాదనతో లెండి ప్రాజెక్టు పనులను ప్రారంభించింది.


రాష్ట్ర సరిహద్దుల్లో నిర్మాణం
మహారాష్ట్ర , ఆదిలాబాద్ సరిహద్దుల్లోని గొనెగాం దగ్గర ప్రాజెక్టు నిర్మాణం తలపెట్టారు.రాష్ట్ర వాటాగా రూ. 236 కోట్లు ఇచ్చేందకు ఒప్పందం కుదిరింది. ప్రాజెక్టు అంచనావ్యయంలో ఏపీ-మహా రాష్ట్ర మధ్య 38: 62నిష్పత్తిలో అంగీకారం కుదిరింగి. ఈ ఒప్పందం మేరకు మొదట హెడ్ వర్క్స్ పనులు ప్రారంభించారు. అనంతరం ఏర్పడిన ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించడంలో ఏపీ మహా రాష్ట్ర మధ్యల అవగాహన ఒప్పందం జరగపోవడంతో ప్రాజెక్టు పనులు ఎక్కడి కక్కడే నిలిచి పోయాయి. ఆతర్వాత తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం ప్రాజెక్టు పునరుద్ధరణకు జీఓ ఆర్ టీ నం 867 సిద్ధమై నప్పటికీ అంతరాష్ట్ర ఒప్పందాలు జరగపోవడంతో 25.14 కిలో మీటర్ల పొడవున తవ్విన కాలువలకు లైనింగ్, సీఎం అండ్ సీడీ పనులు జరగపోవడంతో కాలువల్లో తిరిగి పూడికలు తీసే పరిస్థితి నెలకొంది.

లెండిపై దృష్టి సారించిన ఇరిగేషన్ శాఖ
2003 నుంచి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేస్తే వెనుకబడిన ఆదిలాబాద్, నిజమాబాద్ సరిహద్దు జిల్లాల్లో 22 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశాలను నీటిపారుదల శాఖ అధికారులు సమీక్షించి రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల సమర్పించారు. భూసేకరణ అంశం పరిశీలనతో పాటుగా పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అంచనా వ్యాయాలను సిద్ధం చేసింది. త్వరలో మహారాష్ట్ర నీటిపారుదల శాఖతో చర్చలు జరిపి పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఇప్పటివరకు కేవలం వర్షాధార పంటలపైనే ఆధారపడిన అనేక ప్రాంతాలు సస్యశ్యామలమయ్యే అవకాశాలు పుష్కలంగా ఉండటంతో తాజాగా నీటిపారుదల శాఖ రూపొందించిన అంచనా వ్యయం రూ. 560 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వంఅనుమతి ఇచ్చినట్లు తెలిసింది. ఎన్నికల కోడ్ ముగియగానే ఈమేరకు ఉత్తర్వులు వెలుబడే అవకాశాలున్నాట్లు తెలిసింది.

## ఎన్నికల కమిషన్ సంచలనం.. 10 మందిపై వేటు?

**హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్)**
ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా కొంతమంది అధికారులు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ చెప్పినట్లుగా వ్యవహరించడంలేదని ఈసీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాము జారీచేసిన ఆదేశాలను తుంగలో తొక్కుతున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. వీరిపై నివేదిక పంపించాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసినట్లు తెలుస్తోంది. ఐఏఎస్, ఐపీఎష్ లుకలిపి 10మంది వరకు ఉంటారని, కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల గురించి సీఈసీ నివేదికలు కోరినట్లు సమాచారం. అధికార, ప్రతిపక్ష పార్టీలతో అంటకాగుతున్న అధికారుల సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సేకరించింది. బ్యానర్లు తొలగించడం, ఫ్లెక్సీలు తీయంచడంతోపాటు కోడ్ సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది. అయితే కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఎవరెవరు అలా వ్యవహరిస్తున్నారు? నిబంధనలను అమలు చేయనివారెవరు అనే కోణంలో పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. చీఫ్ ఎలక్షన్ అధికారి చెబుతున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నవారిపై కమిషన్ నిఘా పెట్టింది.
రాజధాని జిల్లాల పరిధిలోని కరకట్టపై ఉన్న పోస్టర్లను, ఫ్లెక్సీలను, స్తంభాలకు కట్టివున్న రాజకీయ పార్టీల రంగులను తొలగించాలని జిల్లా కలెక్టర్ ను సీఈవో మీనా ఆదేశించారు. వీటిని ఆయన స్వయంగా గమనించారు. తర్వాతరోజు మళ్లీ అక్కడకు వచ్చే సమయానికి అవన్నీ అలాగే ఉండటంతో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవాటిని తొలగించమని చెప్పినప్పటికీ ఎందుకు తొలగించలేదంటూ కలెక్టర్ ను ప్రశ్నించారు. జాయింట్ కలెక్టర్ కు ఆ బాధ్యత అప్పగించానని జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో ఆ కలెక్టర్ పై సీఈవో ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు క్లాస్ తీసుకున్నారు. వెంటనే కరెంటు స్తంభాలకు వేరే రంగులు వేయించారు.




## కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

ఒకరు మృతి



**మంగపేట, మార్చి 20 (అక్షరం న్యూస్)**
అదుపు తప్పి ట్రాక్టర్ కాలువలోకి దూసుకెళ్లింది. ఈప్రమాదంలో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన ములుగు జిల్లాలో చోటుచేసుకుంది. మంగపేట మండలం జబ్బోనిగూడెం గ్రామ సమీపంలో బుధవారం ఉదయం ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడడంతో మండల కేంద్రంలోని పొద్మూరుకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఎండీ.యాకూబ్ పాషా (40) మృతి చెందాడు.

మంగపేట మండలం బోరు నర్సాపురం గ్రామంలో పట్టా భూములలో ఇసుక తరలించేందుకు ( ఇసుక క్వారీ ) రోడ్డు కోసం భిక్షంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జబ్బోనిగూడెం సమీపంలోని ఓ రైతు భూమిలో నుండి మట్టి తరలిస్తున్నారు. ఈ క్రమంలో మట్టి లోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పడంతో జబ్బోనిగూడెం సమీపంలో నర్సింహ సాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువలో బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ ఎండీ.యాకూబ్ పాషా ట్రాక్టర్ క్రింద ఇరుక్కుపోయి సంఘటనాస్థలంలోనే మృతి చెందాడు.
సమాచారం తెలుసుకున్న మంగపేట ఎస్సై గోదరి రవి కుమార్ తమ సిబ్బందితో సంఘటనాస్థలంకు చేరుకుని ట్రాక్టర్ క్రింద ఉన్న మృతదేహాన్ని స్థానికుల సహకారంతో బయటకు తీశారు. మృత దేహాన్ని బయటకు తీయడంలో మంగపేట ఎస్సై గోదరి రవి కుమార్ వ్యవహరించిన తీరు అభినందనీయం. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మంగపేట పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం యాకూబ్ పాషా మృతదేహాన్ని ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య రేష్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## తిరుమలగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం..



### నెగ్గిన అవిశ్వాసం

**తిరుమలగిరి, మార్చి 20 (అక్షరం న్యూస్)**
సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజనీపై అవిశ్వాసం నెగ్గింది. అవిశ్వాస తీర్మానానికి 12 మంది కౌన్సిలర్లు ఎక్స్ ఆఫీషియల్ ఎమ్మెల్యే పాల్గొని అందరూ అవిశ్వాసానికి చేతులెత్తారు.దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ అవిశ్వాసం నెగ్గడం జరిగిందని సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవరావు తెలిపారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు చేయడం జరిగింది. అవిశ్వాస తీర్మానం పూర్తయిన తర్వాత కార్యాలయం ముందు కౌన్సిలర్లతో కలిసి ఉంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ విజయ సంకేతం చూపారు. మధ్యాహ్నం రెండు గంటలకు మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాసం తీర్మానం ఉంటుందని ఆర్డీఓ తెలిపారు.

## కులం, మతం పేరుతో ఓట్లు అడగొద్దు..

### రోడ్ షోలో పటాకులు కాల్చొద్దు..

### ఈసీ మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్)**
ఎన్నికల రోడ్ షోలు, ర్యాలీల్లో పటాకులు పేల్చడానికి అనుమతి లేదని కేంద్రం ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. ఎన్నికల ప్రచారానికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేసింది.
ఇవే మార్గదర్శకాలు
అధికారిక వాహనాలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించవద్దు
కాన్వాయ్‌లో పది వాహనాల కంటే ఎక్కువగా ఉండొద్దు ( సెక్యూరిటీ వాహనాలు కాకుండా). ఒకవేళ ఎక్కువ సంఖ్యలో వాహనాలు ఉంటే అవి 100 మీటర్ల దూరంలో ఉండే విధంగా చూడాలి.
ఒక బైక్ మీద ఒక జెండాను మాత్రమే పెట్టాలి. జెండా సైజు 1 అడుగు %ఇ% ఆర అడుగు మాత్రమే ఉండాలి. జెండా కర్ర మూడు అడుగుల కంటే ఎక్కువ పొడవు ఉండకూడదు.
రోడ్ షోలను సెలవు రోజుల్లో నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. పీక్ అవర్స్‌లో కాకుండా ఇతర సమయాల్లో ర్యాలీలు నిర్వహించాలి. దవాఖానలు, బ్లడ్ బ్యాంకులు, ట్రామా కేర్ సెంటర్ల దగ్గర రోడ్ షోలను నిర్వహించవద్దు. రోడ్‌ను పూర్తిగా బ్లాక్ చేయవద్దు. వాహనాలు వెళ్లేందుకు ఒకవైపు ఖాళీగా ఉంచాలి. రోడ్ షోలో ఎంత మంది పాల్గొంటున్నారనేది ముందుగానే సమాచారం ఇవ్వాలి.
గరిష్ఠంగా బ్యానర్ సైజ్ 6%శ%4 మాత్రమే ఉండే విధంగా చూడాలి.
విద్యా సంవత్సరానికి ఆటంకం కలిగే విధంగా పాఠశాలలు, కళాశాలల్లో సభలు, సమావేశాలు నిర్వహించవద్దు. సభలు, సమావేశాలకు ఆయా విద్యా సంస్థల నుంచి ముందుగానే అనుమతి తీసుకోవాలి. ముందుగా వచ్చిన వారికి ముందుగా కేటాయింపు విధానంలో స్కూల్, కాలేజీ స్థలాలను కేటాయించాలి.
దేవాలయాలు, చర్చిలు, మసీదు, గురద్వార్‌లను ఎన్నికల ప్రచారానికి వినియోగించడానికి వీలులేదు.
కులం, మతం ఆధారంగా ఓట్లు అడగడానికి వీలులేదు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తించకూడదు.
వ్యక్తిగత దూషణలు, విమర్శలు వద్దు. అభ్యంతరకర మెసేజ్‌లను ఓటర్లకు పంపకూడదు.
తాత్కాలికంగా ప్రారంభించే పార్టీ కార్యాలయాలు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో ఉండాలి.
లక్ష రూపాయలకు లెక్క చెప్పాలి
ఒక అకౌంట్ నుంచి లక్ష రూపాయలు డిపాజిట్ చేసినా, విత్ డ్రా చేసిన ఆ వివరాలను అందించాలని బ్యాంకులకు ఎన్నికల సంఘం సూచించింది. ఒక బ్యాంకు అకౌంట్ నుంచి అనేక బ్యాంకు అకౌంట్‌లకు ఆర్‌టీజీఎస్ ద్వారా డబ్బులు జమ చేస్తుంటే వాటి

# గొంతెండుతోంది

రాష్ట్రం గొంతెండుతున్నది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. ఇటు తాగు, అటు సాగునీటికి కటకటే. నీటి కరువు జనాలకే కాదు భూములకునూ. రిజర్వాయర్లల్లో తగినంత నీరుందని సర్కారు చెబుతున్నా, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితులు తారుమారయ్యే ప్రమాదం లేకపోలేదు. నీటికోసమే రాష్ట్రం ఆవిర్భవించినా, గత పదేండ్లల్లో ఆ ఉద్యమ కృషి నీటి వనరుల అభివృద్ధిలో కనిపించలేదు. రూ. వేల కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత కూడా కలగానే మిగలడం ఆందోళన కలిగించేదే. బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు,తాగునీటి ప్రాజెక్టులు నిర్మించినా, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిణామాలు ఫలితాలు రాలేదన్ని నిరూపిస్తున్నా యి. సాక్ష్యంగా నిలుస్తున్నాయి. 2014తో పోల్చుకుంటే, 2022-23 నాటికి భూగర్భజలాలు భారీగా పెరిగాయ నేది సర్కారు కామెంట్. దీన్ని ఎవరూ కాదనలేకపో యినా, 'తెలంగాణ డైనమిక్ గ్రౌండ్ వాటర్ రిసోర్సెస్ కంప్యూటెడ్' అనే సంస్థ నివేదిక చెప్పింది. కాగా కొన్ని నెలల్లోనే పరిస్థితులు దిగజారాయి. దీనికి సరైన నీటి విధా నాలు అనుసరించకపోవడం, అమలు చేయకపోవడమే కారణం.

గతేడాది సెప్టెంబరులో ఆశించిన మేరకు వానలు పడలేదు. దీంతో అది భూగర్భజలాలపై తీవ్ర ప్రభావమే చూపింది. తాగునీటి ఎద్దడికీ దారితీసింది. అలాగే వ్యవసాయ సాగును దెబ్బతీసింది. దానికితోడు కేసీఆర్ పెట్ ప్రాజెక్టు దాదాపు రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటుచేసుకున్న పగుళ్లు, సీపేజీల మూలంగా నీటిని పూర్తిగా వదిలేయాల్సి వచ్చింది. దీంతో భూగర్భజలాలు మళ్లీ యథాస్థితికి చేరాయి. మిషన్ భగీరథ ప్రాజెక్టు 2045 నాటి ప్రజావసరాలకుగాను రూ.38 వేల కోట్లతో నిర్మించారు. ఎద్దును కొని పగ్గాన్ని మరిచినట్టు తెలంగాణలో నీటి పంపిణీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వైచిత్రి. లీకేజీలు, నిర్వహణా సమస్యలతో 44 డిగ్రీల ఎండలో సామాన్యులను రోడ్డెక్కించే దుస్థితి.

తాగు, సాగునీటి రిజర్వాయర్లు నిండుకుంటున్న వేళ, సాధారణ ప్రజలకు హెచ్చరికనే. భూగర్భజలాలు 39.782 టీఎంసీల నుంచి 27.508 టీఎంసీలకు తగ్గాయి. రాష్ట్రంలోని 12 ప్రధాన సాగునీటి రిజర్వాయర్లల్లో నీటి నిల్వలు 438 టీఎంసీల నుంచి 283.41 టీఎంసీలకు అంటే 45 శాతం పడిపోయాయి. దీంతో యాసంగి సాగుపై ప్రభావం పడింది. 54 లక్షల ఎకరాలకుగాను 43 లక్షలు మాత్రమే సాగైంది. సుమారు 11 లక్షల ఎకరాల్లో రైతులు సాగుచేయలేకపోయారు. ఇదీ వ్యవసాయ శాఖ లెక్క. అలాగే రాష్ట్రంలో కేవలం ఆరు జిల్లాలు మినహా మిగతా అన్నీ చోట్లా వర్షాభావ పరిస్థితులే నెలకొన్నాయి. నాగర్‌కర్నూల్, జోగులాంబ-గద్వాల జిల్లాల్లో మరీ తక్కువ. దీంతో తెలంగాణలో పరిస్థితులు ఎంత కఠినంగా మారనున్నాయో కండ్లకు కడుతున్నది.

సాంకేతిక, ఆర్థిక, పర్యావరణ కోణాల్లో ప్రాజెక్టులు నిర్మించాలనేది సాగునీటిరంగ నిపుణుల మాట. తొందరపాటు నిర్ణయాలతో ఆర్థిక, పర్యావరణ నష్టాలు జరుగుతున్నాయనేది వారి ఆవేదన. రాజకీయ, పర్యావరణ, ఆర్థిక, సామాజిక, సాంకేతికాంశాలను మిళితం చేసే



నీటి (నదులు, వాగులు, చెరువులు, ప్రాజెక్టులు) నిర్వహణ వ్యవస్థ నిర్మాణంలో వినూత్న ఆలోచనలను ప్రేరేపించే సుపరిపాలన పద్ధతులు అవలంభించాలనేది సూచన. ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం పాతదే. భూవినియోగం, విస్తీర్ణంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోవడం గమనార్హం. నీటికొరత పెరుగుతున్న దనడానికి ప్రస్తుత దుస్థితి, అధ్యయనాలే సాక్ష్యం. పర్యావరణ మార్పులను తట్టుకునే నీటివనరులను పెంపొందించాలి.ప్రస్తుత నీటి విధానాలను సమీక్షించు కుని ముందుకు పోవాల్సిన అవసరాన్ని గుర్తించాలి. తాజా పరిస్థితులూ ఆ వాస్తవాలను నొక్కి చెబుతున్న విషయాన్ని అంగీకరించాలి. ఆ మేరకు కార్యాచరణ ఉండాలి.

నీటిపారుదల ప్రాజెక్టుల్లో రైతుల భాగస్వామ్యం అత్యంత కీలకం. ప్రణాళిక దశనుంచే అనుకున్న లక్ష్యాల సాధనకు అడుగులు పడాలి. అందుబాటులోకి వచ్చే నీరు, విద్యుత్ వినియోగం సమర్థవంతంగా ఉండటానికి తగిన పంటల విధానం రూపకల్పనకు రైతులతో విస్తృత సంప్రదింపులు తప్పనిసరి. వాతావరణంలో మార్పులతో పుడమి వేడి పెరుగుతున్న మాట ఎవరూ కాదనలేనిది. అప్పుడు సర్కారీ పెట్టుబడులు అర్థవంతంగా, ప్రయోజన కారిగా ఉండాలనేది ఆర్థికవేత్తల అభిప్రాయం. రోజురోజుకూ అధికమవుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికల రచన జరగాలి. అమలూ పకడ్బందీగానే ఉండాలి. రాజకీయ అవినీతి, అశ్రీతపక్ష పాతానికి ఆనవాలుగా నిలిచింది నేడు కాళేశ్వరం ప్రాజెక్టు. గత ప్రభుత్వం రీడిజైనింగ్, పునరుద్ధరణ, సంస్కరణలు, అద్భుతాలు అంటూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టుల్లో అధ్యయనం, లోతైన పరిశీలన, పారదర్శకత, జవాబుదారీతనం లేకపోవడమే కాళేశ్వరం విఫలమవడానికి ప్రధాన కారణంగా నిపుణుల విమర్శ. గతకాలపు అనుభవాలను గుణపాఠాలు స్వీకరించి ముందడుగు వేయడం ప్రస్తుత రేవంత్ సర్కారు కర్తవ్యంగా భావించాలి.

## ఢిల్లీలో ఏఐసిసి నాయకులు రాజేష్ లీలొథీయా ను కలిసిన వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ



హన్మకొండ జిల్లా /ఢిల్లీ /అక్షరం న్యూస్ : ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో నేషనల్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ కలవడం జరిగింది ఈ సందర్భంగా రాజకీయంలో డాక్టర్ రామకృష్ణ కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న కృషి కి అభినందించారు. భవిష్యత్తులో మంచి అవకాశం వస్తుందని ఆశీర్వదించారు ఈ సందర్భంగా డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ పెద్దలు నేషనల్ చైర్మన్ ఆశీర్వాదం చాలా స్ఫూర్తినిచ్చిందని ఇంకా నాలో పట్టుదల పెరిగిందని పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం భవిష్యత్తులో ఇంకా కష్టపడి పని చేస్తానని డాక్టర్ రామకృష్ణ ఢిల్లీ ఏఐసిసి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇలా అన్నాడు. కాంగ్రెస్ పార్టీ మీద పూర్తి నమ్మకం ఉందని తప్పకుండా కష్టపడి పనిచేసే నాలాంటి కార్యకర్తకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కార్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సీతక్క, పొంగులేటి, కొండ సురేఖ మురళి, నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్. నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవ రెడ్డి, యశస్విని రెడ్డి, ఇందిరా మిగతా ఎమ్మెల్యేలు అందరు కూడా సహకరిస్తారని తప్పకుండా టికెట్టు వచ్చేలా నన్ను ఆశీర్వదిస్తారని నమ్ముతున్నానని డాక్టర్ రామకృష్ణ అన్నారు. నాకు గుర్తింపు ఇస్తుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తనకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ నిర్వహణకు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, తదితర అంశాలపై చేపట్టాల్సిన చర్యలపై సంభందిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -20 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో నామినేషన్ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదలవు తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ ల స్వీకరణ, ఏప్రిల్ 26 న నామినేషన్ ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 లోపు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని, నామినేషన్ల సమయంలో పాటించాల్సిన నియమ, నిబంధనలపై ముందస్తుగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ఫారంలు ఆన్ లైన్ లో, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థి నూతన ఫోటో, అఫిడవిట్ తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థికి ఎన్నికల కమీషన్ నిబంధనలు, ఎన్నికల ఖర్చు వివరాలు, రేట్ చార్ట్, ఎన్నికల వ్యయ రిజిస్టర్ లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందజేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.
ప్రతిరోజు వచ్చే నామినేషన్ వివరాలు నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని, అభ్యర్థుల యొక్క అఫిడవిట్ ను ఎవరైనా సవాల్ చేస్తూ కౌంటర్ దాఖలు చేస్తే ఆ వివరాలు సైతం నోటీసు బోర్డులో ప్రదర్శించాల్సి ఉంటుందని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి తన పేరును బ్యాలెట్ పేపర్ పై తెలుగులో తప్పనిసరిగా ఎలా రాయాలో తెలియజేయాలని, అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల క్రమ సంఖ్య ఉండాలని అన్నారు.
రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సీసీ కెమెరాలు అందుబాటులో ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ అంశంపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ముందస్తుగా డ్రై రన్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, అధికారులు మ్యాన్యువల్స్ పూర్తిగా చదవి ఎన్నికల నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎవరికి పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభంజనంలో కాంగ్రెస్ కనుమరుగవడం ఖాయం

**-మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**
**-బిజెపిలో చేరిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు**



**పెద్దపల్లి టౌన్ మార్చి 20 అక్షరం న్యూస్ :** దేశప్రజల చూపు భారతీయ జనతా పార్టీ వైపు ఉందని మోదీ ప్రభంజనంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవడం ఖాయమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు రాఘవపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కాంగ్రెస్ బిఎస్పి పార్టీకి చెందిన యువకులు గ్రామస్తులు భారీ ఎత్తున బిజెపిలో చేరగా వారికి కాశాయ కండువా కప్పి గుజ్జుల పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60యేళ్ళు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ రూ.40లక్షల కోట్ల అవినీతికి పాల్పడి ప్రజలను దోచుకుందని ఆరోపించారు మరోవైపు అవినీతి రహిత పాలన అందిస్తూ దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేయడం ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోదీ తిరుగులేని నేతగా ఎదిగారని తెలిపారు రాబోయే లోక్ సభ ఎన్నికల్లో నాలుగువందల స్థానాలను కైవసం చేస్తుకుంటామని ధీమా వ్యక్తం చేశారు పెద్దపల్లి పార్లమెంటులో కమలం జెండాను ఎగురవేస్తామని స్పష్టం చేశారు ఎన్నికలకు ముందుగానే కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు చేతులెత్తేశాయని బిజెపి గాలిలో రెండు పార్టీలు కొట్టుకుపోనున్నాయని అన్నారు మూడవసారి మోదీని ప్రధానిగా చేయడం కొరకు ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఠాకూర్ రాంసింగ్ పిన్నింటి రాజు పల్లె సదానందం పర్స సమ్మయ్య అక్కెపల్లి క్రాంతి మొలుగూరి రాజవీరు కాసనగొట్టు విజయ్ ముస్త్యాల సంతోష్ మొహమ్మద్ ఫహీం కోనేటి సదయ్య దూలం సతీష్ కాసుల సతీష్ దొడ్ల శ్రీనివాస్ సత్తయ్య జొన్నగడ్ల గనేష్ బిల్డర్ సత్తి నరసిమ్హులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉష వ్యాఖ్యలు అర్థరహితం..

**- బీఎస్పీని ఎవరూ ఖాళీ చేయలేరు.**
**- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య.**



**పెద్దపల్లి టౌన్ మార్చి 20 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలో బీఎస్పీ నాయకులు అందరు ఖాళీ అయ్యారని దాసరి ఉష చేసిన వాఖ్యాలు అర్థరహితమని, ఆమె వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య తెలిపారు. బీఎస్పీ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీతో ప్రజల్లో గుర్తింపు పొందిన ఉష కన్నతల్లి లాంటి పార్టీపై అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. పార్టీని మోసం చేసిన ఉషకు రాబోయె రోజుల్లో రాజకియ జివితం ఉండుదన్నారు. ఉష కోసం నిజాయితిగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పనిచేసారని గుర్తు చేశారు. ఇకపై బీఎస్పీపై అసత్య ప్రచారం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అడ్వైజర్ పేగ నరేష్, ప్రధాన కార్యదర్శి మమిడిపల్లి కాంతయ్య, అర్గనైజింగ్ సెక్రటరి నక్క తిరుపతి, చిప్పకుర్తి శంకర్, జిల్లా మహిళ కో కన్వినర్ కెవల్ అనిత, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నర్ల గొపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, పెద్దపల్లి టౌన్ అధ్యక్షులు రామిళ్ళ శారద, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు, నాయకులు బొంకూరి సాగర్, కల్వల శ్రీను, బోంకురి అన్వేష్, గాజుల సుజిత్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి



**- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 20(అక్షరం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని కొప్పూరు గ్రామంలో గ్రామ స్థాయి అంబేద్కర్ సంఘం నూతన కమిటీని మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొప్పూరు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా కొమ్ముల రవీందర్, ఉపాధ్యక్షుడిగా మంద రాజు, ప్రధాన కార్యదర్శిగా గడిపె రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందులో భాగంగా మండలంలో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, ప్రజా సంఘాల నాయకులు ద్యాగల సారయ్య, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు బొల్లంపల్లి రమేష్, తాళ్లపల్లి అశోక్, సుంచు సతీష్, కొమ్ముల రవీందర్, ఎర్ర మొగిలి, కొమ్ముల కుమారస్వామి, తూముల రాజమౌళి, కొమ్మల రాజేందర్, అంబాల చక్రపాణి, గడిపె బిక్షపతి, రేణికుంట్ల ప్రసాద్, తాదూరి చిరంజీవి, సుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలకు శుభాకాంక్షలు తెలిపిన పువ్వాళ్ళ



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 20 / అక్షరంన్యూస్ :** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వరరావుకి సంజీవరెడ్డి భవన్ లో బుధవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దోండపాటి వెంకటేశ్వరరావు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ పాలకుర్తి నాగేశ్వరరావు మారం కరుణాకర్ రెడ్డి సామినేని సురేష్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ వాలీబాల్ మరియు లాన్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు

**- వాలీబాల్ మరియు లాన్ టెన్నిస్ సత్తా చాటుతున్న కేటిపిఎస్ , కెటిపిపి జట్లు**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.20 / అక్షరం న్యూస్:** కేటిపిఎస్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న టీఎస్ జెన్కో రాష్ట్ర స్థాయి ఇంటర్ ప్రాజెక్ట్ వాలీబాల్ మరియు లాన్ టెన్నిస్ టోర్నమెంట్ కు వేదికైన పాల్వంచ కేటిపిఎస్ లో విద్యుత్ ఉద్యోగుల క్రీడలు అట్టహాసంగా జరుగుతున్నాయి. మొదటి రోజు వాలీబాల్ పోటీలలలో కేటిపిఎస్ 7వదశ , బిటిపిఎస్ , కేటిపిఎస్ 5,6వదశ , కెటిపిపి జట్లు విజయం సాధించి ముందువరుసలో ఉన్నారు. అలాగే లాన్ టెన్నిన్ ,డబుల్స్ లో కూడా కేటిపిఎస్ 7వదశ , బిటిపిఎస్ , కేటిపిఎస్ 5,6వదశ , కెటిపిపి జట్లు విజయదుందుభి మోగిస్తూ ముందు వరుసలో ఉన్నారు. మ్యాచ్ రిఫరర్ గా కె.కాంతారావు, ఎం. విరునాయక్, కె.రాంబాబు ,వి.ప్రసాద్ రావు,జి.వెంకటేశ్వర్లు ,ఎం.నాగేశ్వరావు,బి.కబీర్. ఎం.ప్రకాష్ వ్యవహరిస్తున్నారు. కేటిపిఎస్ స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు ఎస్.లోహితానంద్, ఎస్.ఈ సివిల్ గేమ్స్ సెక్రటరీ వై.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తనివ్వం

**- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 20, అక్షరం న్యూస్:** వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తనివ్వకుండా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. బుధవారం స్థానిక శివాలయం దగ్గర సి.సి రోడ్డు క్రింద పైప్ లైన్ గత కొన్ని రోజులుగా లీకై నీరు వృధాగా పోతుండడంతో లీకేజీ మరమ్మత్తులు చేపట్టి యధావిధిగా మంచినీటిని అందిస్తున్నట్లు వివరించారు. ఎక్కడ లీకేజీ ఉన్న తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టి మంచినీరు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్/సైదాపూరు,మార్చి20(అక్షరం న్యూస్):** మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ మాజీ శాసన సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా, నియోజకవర్గంలోని ఈటల అభిమానులు,కార్యకర్తలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు.శుభాకాంక్షల బ్యానర్లతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.కేక్ కట్ చేసి స్థానికులకు పంచారు.ఈ కార్యక్రమం లో వెన్కెపల్లి ఎంపీటీసీ జంపాల సంతోష్,ఓబీసీ మండల అధ్యక్షుడు నెల్లి శ్రీనివాస్,ఈరల్ల శ్రీనివాస్,నీర్ల సతీష్,బలవేణి శంకర్,చిలువేరు రాజు,మెడవేని నరేష్,బైరి శ్రీనివాస్,ఈరల్ల కుమార్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**- ఘనంగా సన్మానించిన డైరెక్టర్లు**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),మార్చి20, అక్షరం న్యూస్:** జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారం ఎన్నికలు బుధవారం రోజు నిర్వహించారు, ఈ ఎన్నికల్లో రెండవసారి కూడ అధ్యక్షునిగా, కొలిపాక నరసయ్య, ఉపాధ్యక్షునిగా బొజ్జం సారయ్య, డైరెక్టర్ గా గట్టేపల్లి గ్రామానికి చెందిన ఐలవేణి వీరస్వామి, తొమ్మిది మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ వీరస్వామి మాట్లాడుతూ ముదిరాజ్ లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని, ఎల్లప్పుడూ, వెన్నంటే ఉంటానని అన్నారు. రెండవసారి ఎన్నికైన అధ్యక్షులు,ఉపాధ్యక్షులకు, డైరెక్టర్ లు గజమాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి,శాలువతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు, కొలిపాక సంపత్ కొలిపాక శీను, కొలిపాక సంపత్ కొలిపాక చిరంజీవి,పిట్టల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్ మెంట్ నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తు గడువు పెంపు

**- జీఎం చింతల శ్రీనివాస్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 20/అక్షరం న్యూస్:** ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ఆర్జీ-1 జియం చింతల శ్రీనివాస్ తెలిపారు.నైపుణ్యాభి వృద్ధి కోర్సుల్లో ఉచిత శిక్షణకు సంస్థ ఇచ్చిన గడువు ఈ నెల 15తో ముగిసింది. సింగరేణి పరిసర ప్రాంత యువత విజ్ఞప్తి మేరకు ఈ నెలాఖరు వరకు పెంచి నట్లు వారు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మొత్తం 38 రకాల వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో కాస్మోటాలజీ, బ్యూటీషియన్, టైలరింగ్ (మహిళలకు మాత్రమే), డ్రోన్, సోలార్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డీటీపీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి కలిగిన 18-42 ఏళ్ల మధ్య వయసు నిరుద్యోగులు అర్హులని చెప్పారు. కాస్మోటాలజీ కోర్సుకు విద్యార్హత అవసరం లేదని, ఇతర కోర్సు లకు డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఒక్కో బ్యాచ్ 20 మంది చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. దరఖాస్తులను సమీపం లోని అర్జీ.1 జీవీటీసీ కార్యాలయంలో నేరుగా అందించాలని తెలిపారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 20 :** గర్భిణీ మహిళలు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకొని రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అంగన్వాడీ టీచర్ రజిత అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలో అంగన్వాడి సెంటర్ లలో పోషణ పక్షం ఉత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా అన్నప్రాసన్న, శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు, బాలిం తలు తీసుకోవాల్సిన ఆహార నియమాలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. అదే విధంగా ప్రతి గ్రామంలో ఉన్నటువంటి రెండున్నర ఏళ్ల పిల్లల నుండి 5సంవత్సరాలలోపు చిన్న పిల్లలను తప్పకుండా అంగన్వాడీ స్కూళ్లకి పంపించాలని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సెక్రెటరీ జనరల్ జనక్



**అక్షరం న్యూస్ / మార్చి 20 :** హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసం లో బుధవారం తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకుగాను వారిని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్. ఈ కార్యక్రమంలో వారితో పాటు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి,సెంట్రల్ క్యాంపె నింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## గంగారం కొత్త గూడ ఉమ్మడి మండలాలకు అభివృద్ధి పనులకు నిధులు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 20(అక్షరం న్యూస్):** ఉమ్మడి మండలాల అభివృద్ధి కోసం పలు సమస్యలను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్కకు వారి కార్యాలయంలో వివరించిన కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏజెన్సీ ప్రాంతంలో వెనుకబడిన గంగారం కొత్తగూడ మండలాలకు ఇప్పటికీ 110 కోట్ల రూపాయల గల రహదారులు రోడ్లు గ్రామాల లింకు రోడ్లు సీసీ రోడ్లు కల్వర్టులు, బ్రిడ్జిలు ఇతర ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేసిన మంత్రి సీతక్క, ఉమ్మడి మండలాల్లో అంగన్వాడి సెంటర్ బిల్డింగులు, ఇతర, గ్రామాల రహదారులు, పలు సమస్యలపై మంత్రి సీతక్క వివరించి ఏజెన్సీ మండలాలకు పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులకు నిధులు కల్పించాలని కోరారు గంగారం కొత్త గూడ మండలాలకు ప్రత్యేక చొరవ చూపి నిధులు ప్రభుత్వపరంగా మంజూరు చేసినందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## నూతన గ్రామ కమిటీ ఎన్నిక..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్):** సింగరేణి మండలంలోని కమలాపురం గ్రామంలో మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఆ సంఘం మండల అధ్యక్షులు గమిడి నరసింహారావు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులుగా మల్లం వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా సింగంశెట్టి రమేష్ తో పాటు సభ్యులుగా సింగంశెట్టి బ్రహ్మయ్య, మల్లం నాగయ్య, గమిడి శ్రీనివాసరావు, మల్లం లింగయ్య, మల్లం శ్రీనివాసరావు, రాయపాటి రమేష్, సింగంశెట్టి సతీష్ లను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముత్యాల సురేష్, కోశాధికారి వాకాటి సురేష్, గౌరవ సలహాదారు కంచి రమేష్, వట్టం రమేష్ పాల్గొన్నారు.

# జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**- క్రొత్త బోర్ల మంజూరు విషయమై నియమ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి.20/ అక్షరం న్యూస్:** త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు . బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపిడివో, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు మరియు ఆర్డ బ్ల్యుఎస్ ఇంజినీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలాశ యాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందు ముందు ఏ ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాల న్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ లు చేయాలని, ప్రయివేటు బావులు, నీటి వనరులు లీజుకు తీసుకోనుట ఏర్పాటు చేయాలని, నీటి వనరులు ఉన్న గ్రామాల్లో సరిపోను ఉన్నది లేనిది చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధప్రా తిపదికన పూర్తి చేయాలన్నారు. బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రయివేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్రొత్త బోర్ల మంజూరు విషయమై నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆమె అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఈ లు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. త్రాగునీటి ట్యాంక్ పరిశుభ్రత పూర్తి బాధ్యత పంచాయతీ సెక్రటరీలదే అని, ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని ఆదేశించా రు. జిల్లాలో 350 ఇంకుడు గుంతలు మంజూరు చేసినప్పటికి ఇప్పటి వరకు పూర్తి కాకపోవడం పై అసహనం వ్యక్తం చేసారు. వారం రోజుల లో అన్ని పూర్తి చేసి నివేదిక సమర్పించాలి అని ఆమె ఎంపీడీఓ లను ఆదేశించారు. త్రాగునీటి ఎద్దడి కగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, మిషన్ భగీరథ ఈఈ తిరుమ లేష్, ఇంచార్జ్ డిపిఓ సుధీర్ కుమార్, అన్ని మండలాల మిషన్ భగీరథ డి ఈ లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘం కార్యవర్గం ఏకగ్రీవం




**- అధ్యక్షులుగా కులిపాక నరసయ్య**
**- ఉపాధ్యక్షులుగా బొజ్జం సారయ్య**

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 20 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు బుధవారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్లో సహకార శాఖ అధికారుల సమక్షంలో జరిగింది. పెద్దపల్లి జిల్లాలో 11 డైరెక్టర్ల స్థానాలకు గాను మంగళవారం అన్ని స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. బుధవారం జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానానికి ఒకే నామినేషన్ దాఖలు కావడంతో అధ్యక్షులుగా పెద్దపల్లికి చెందిన కొలిపాక నరసయ్య ఉపాధ్యక్షులుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన బొజ్జం సారయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సహకార శాఖ అధికారులు వెల్లడించారు. అనంతరం సహకార శాఖ అధికారులు జిల్లా అధ్యక్షులు నరసయ్య, ఉపాధ్యక్షులు బొజ్జం సారయ్యతో పాటు డైరెక్టర్లు అయిలవేణి వీరస్వామి, కందుల శ్రీనివాస్, చిట్ల శ్రీనివాస్, పెద్దపల్లి సుజాత, పోతరబోయిన క్రాంతి కుమార్, పొలవేని మొండయ్య, బోయిరి శ్రీకాంత్, రేండ్ల కోటయ్యలతో పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక నరసయ్య మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మత్స్య సహకార సంఘాల పటిష్టత కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులు అధికారులతో సమన్వయం చేసి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సంధ్య చిరంజీవి, మాజీ సర్పంచులు చుంచు సదయ్య, సదయ్య మచ్చ సహకార సంఘం అధ్యక్షులు సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# ఐపీఎస్ పాఠశాలలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) మార్చి 20, అక్షరం న్యూస్:** మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే తరచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ తో కలిసి దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చిన్నారుల దంతాల పట్ల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నోటి వ్యాధులు తలెత్తకుండా ఉండాలంటే తరచు దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైతం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దంత వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యులను నియమించాలని కోరారు. భవిష్యత్తులో అసెంబ్లీలో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. డైరెక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మణిదీప్ ఈ పాఠశాలను ఎంపిక చేసుకుని ఇక్కడ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, టి డి ఎస్ ఏ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజ గజవెల్లి, దంత వైద్యురాలు మహాలక్ష్మి, డాక్టర్ విగ్నేష్ గౌడ్ జూలూరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ఆపరేషన్ చేయూత" ఆకర్షితుడై స్వచ్ఛందంగా లొంగిపోయిన మడవి బుద్ర

**- లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం జరుగుతుంది**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.20/ అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చేపట్టిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం పోలీసులు మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సిబ్బంది నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలకు ఆకర్షితుడై మడవి బుద్ర %ా/శీ%. బీమా, 29 సం". ఎర్రంపాడు గ్రామం, చర్ల మండలం స్వచ్ఛందంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు ఎదుట లొంగిపోవడం జరిగింది.ఇతని పై తెలంగాణ ప్రభుత్వం తరపున 4 లక్షల రివార్డు కలదు. మడవి బుద్ర అలియాస్ కృష్ణ 2010వ సంవత్సరంలో చర్ల- శబరి ఏరియా కమిటీలో చేరి 2015వ సంవత్సరం వరకు దళసభ్యునిగా పనిచేసినాడు. 2015వ సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యునిగా ప్రమోషన్ పొంది తెలంగాణ రాష్ట్ర మావోయిస్ట్ పార్టీ ప్రెస్ టీం బాధ్యతలను నిర్వహించినాడు. మావోయిస్టు పార్టీ కేంద్ర రాష్ట్ర కమిటీ సభ్యులైన హరిభూషణ్, బండి ప్రకాష్, దామోదర్ వంటి అగ్రనాయకుల దగ్గర పనిచేస్తూ మావోయిస్టు పార్టీకి సంబంధించిన విప్లవ సాహిత్యాన్ని, ప్రెస్ నోట్లను, కరపత్రాలను తయారుచేస్తుండేవాడు. మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు వారి ఉనికి కాపాడుకోవడానికి చేస్తున్న చర్యలు, మావోయిస్టు పార్టీ వలన ఏజెన్సీ ప్రాంతానికి జరుగుతున్న నష్టం పట్ల విసుగుచెంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై మావోయిస్టు పార్టీని విడిచి బయటకు రావడానికి సముఖంగా ఉన్నారు. కానీ మావోయిస్టు అగ్ర నాయకులు లొంగిపోవాలని నిర్ణయించుకున్న దళసభ్యులను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడం, దళం నుండి పారిపోయిన వారిని తిరిగి పట్టుకొని వేధించడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం అనేక అకృత్యాలకు పాల్పడుతున్నారని, గత కొంత కాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసి ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి ఛత్తీస్ ఘడ్ ప్రాంతానికి మాత్రమే పరిమితమైనది, కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూల్లే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని అమాయకపు ఆదివాసీలను బయభ్రాంతులకు గురిచేస్తున్నారని, లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని, స్వయంగా గాని తమ దగ్గరలో గల పోలీసు స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారులను గానీ సంప్రదించగలరని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్నీ రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ప్రకటించారు.

# సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 20 (అక్షరం న్యూస్):** నలుగురి ఆకలి తీర్చే రైతన్న ఇప్పుడు దిగాలు పడ్డాడు. సాగునీరు అందక పంటలను కాపాడుకోలేక విలవిలలాడుతున్నాడు. వేసవి ఆరంభం కాకముందే వాగులు, బావులు, బోర్లు ఎండిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. భీమదేవరపల్లి మండలంలో సుమారు వందల ఎకరాల్లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. మండలంలోని భీమదేవరపల్లి, వంగర, రత్నగిరి, గాంధీనగర్, మాణిక్య పూర్, వీర్ల గడ్డ తండా, మల్లారం, కొత్తపల్లి, ముల్కనూర్ గ్రామాల్లో తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది. వాగుల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండడం, వర్షాభావ పరిస్థితులు, బోర్లు, వాగులలో నీరు లేకపోవడంతోనే పంటలు ఎండిపోయాయని రైతులు వెల్లడిస్తున్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తదితర గ్రామాల్లో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులకు సాగునీరు అందించి వారిని ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గౌరవెల్లి ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగడంతో రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ లాల సందీప్, సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య, ప్రధాన కార్యదర్శి గుండెల్లి సదానందం, శ్రీ రామోజీ శ్రీనివాస్, మొలుగు సంపత్, వేముల ప్రసాద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖురాన్‌తోనే మానసిక ప్రశాంతత..





**- ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్**

**ఖమ్మం /తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్):** పవిత్ర గ్రంథం ఖురాన్ ను చదవడం.. నేర్వడం.. ఆచరించడం.. ద్వారా ప్రతి మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ అన్నారు. ఎప్పుడైతే మనిషి ప్రశాంతంగా ఆలోచించడం మొదలుపెడతాడో.. అప్పుడు సమాజంలో ఏ సమస్యలు తలెత్తబోవని, తద్వారా అది మానవాళి వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక తరావీహ్ నమాజ్ ద్వారా తొమ్మిది రోజుల్లోనే ఖురాన్ పఠనం పూర్తి చేశారు. ఈ సందర్భంగా మదర్సాలో జరిగిన ఖత్మే ఖురాన్ వేడుకలో ముఫ్తీ రవూఫ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. నేటి తరం పిల్లలు ఖురాన్ ను ప్రేమించడం.. గౌరవించడం గురించి నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని గుర్తు చేశారు. మనిషి తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలంటే విశ్వాసం ఒక్కటే ఆయుధమని ఆయన అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ అల్లా పై విశ్వాసం తో జీవించడం నేర్చుకోవాలన్నారు. ఇస్లాం ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరు.. మరో పది మందికి చేరవేయాలని సూచించారు. తమ పక్కన ఉండే పొరుగువారి ఆకలి ని తీర్చమనే గొప్ప మానవతను చాటి చెప్పిందే ఇస్లాం అన్నారు. అందుకే ఇస్లాం ను ఇతరులు చూసి నేర్చుకునే విధంగా ముస్లింలు ఆచరణ ఉండాలని హితవు పలికారు. అంతకు ముందు జరిగిన ఇఫ్తార్ విందు కు నగర నలుమూలల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# ఎంపీ వద్దిరాజుకు రాజ్యసభ ఛైర్మన్ శుభాకాంక్షలు







**ఖమ్మం/ తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్):** రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు మీ సేవల పట్ల మరింత నమ్మకం కలిగి, విశ్వాసం వ్యక్తం చేస్తూ రాజ్యసభకు తిరిగి ఎన్నుకున్నారని తన సందేశంలో ఛైర్మన్ పేర్కొన్నారు. రాజ్యసభకు తిరిగి ఎన్నికైన తర్వాత ఎంపీ రవిచంద్ర ఛైర్మన్ ధనఖర్ ను బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిచంద్రతో ఛైర్మన్ మాట్లాడుతూ "ఈ ప్రజాస్వామ్య దేవాలయం (పార్లమెంట్)లో అర్థవంతమైన, ఆరోగ్యకరమైన చర్చలు జరిపేందుకు నీ అనుభవం చాలా అవసరం"అని పేర్కొన్నారు."నీ సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమర్థత, వ్యక్తీకరణ పార్లమెంట్ ఔన్నత్యాన్ని మరింత పెంచగలవు"అంటూ నీతో కలిసి పని చేయడానికి తాను ఎదురుచూస్తున్నానని వద్దిరాజుతో ఛైర్మన్ ధనఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తనకు శుభాకాంక్షలు తెలిపిన ఛైర్మన్ జగదీప్ ధనఖర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, ధన్యవాదాలు చెప్పారు.

# పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

**- తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు నేత**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 20 :** పద్మశాలి కులస్తులు చైతన్యంగా ఉంటేనే భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించవచ్చని పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీలు పద్మశాలి కులస్తులకు అవకాశం కల్పించాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూపార్లమెంట్ ఎన్నికల్లో పద్మశాలీలు అత్యధికంగా ఉన్న స్థానాల్లో అవకాశం కల్పించాలని అన్ని పార్టీలకు కోరడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటుతోపాటు సంఘం బలపేతానికి కృషి చేస్తామని ఆయన వివరించారు. బడ్జెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ కు ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం 25 వందల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు పద్మశాలి కార్మికులు గుర్తింపు కార్డులతో పాటు వారికి బ్యాంకు రుణాలు. అందించే ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర నాయకులు సామల పరమేశ్వర్, క్యామ వెంకటరమణ, పరికిపండ్ల అశోక్, గద్దె వెంకటరామయ్య.. జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ శాఖలో నిరుపయోగకరంగా ఉన్న వస్తువుల (స్క్రాప్ )వేలం

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.20/ అక్షరం న్యూస్:** జిల్లా పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో నిరుపయోగకరంగా మారిన వస్తువులను ది.26.03.2024 (మంగళవారం) నాడు ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ , ఐరన్ స్క్రాప్, కుట్టు మిషన్, పాత టైప్ మెషిన్స్ మరియు ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి వేలంపాట నందు ఆసక్తి గల వారు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని ఆర్ఐ అడ్మిన్ రవి (8712682143) సంప్రదించగలరని తెలియజేసారు.

## బిసి కార్పోరేషన్ చైర్మెన్ జేరేపేటి జైపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి మార్చి 20 అక్షరం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర బిసి కార్పోరేషన్ చైర్మెన్ గా నియమాకం అయిన జేరేపేటి జైపాలను హెూప్ ఫౌండేషన్ చైర్మెన్, హకీ తెలంగాణ ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ కలిసి అభినందనలు తెలిపారు. జైపాల్ లాంటి సీనియర్ నాయకులకు ప్రభుత్వంలో భాద్యతలు కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిల సంక్షేమంతో పాటు, అభివృద్ధి కోసం కృషి చేయాలని జైపాల్ తో కొండ విజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## జగదాంబమాతా,సేవాలాల్ మహారాజ్‌ల దేవస్థానంలకు భూమి పూజ



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) మార్చి 20 :** మండలంలోని మంగలి బండ తండా, దుబ్బ తండాలో బుధవారంజగదాంబ మాత సేవలాల్ మహారాజ్ దేవస్థానానికి భూమి పూజని మాజీ జడ్పిటిసి మారుజోడు రాంబాబు చేశారు, ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు,అనంతరం మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు, దేవస్థాన నిర్మాణం కొరకు దుబ్బ తండకు చెందిన మూడు రవి నీలమ్మ భూమిని విరాళంగా అందజేశారు, కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి, చుక్క కిషన్, ద్యావర యాకయ్య, ఆకుల వినోద్, చంద్రు, నరసింహ, భీమాజీ, గూగుల్లో ఐలయ్య, అంజ, మూడు మల్లేష్, రామచందర్, శీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవ దాల్ జిల్లా జనరల్ సెక్రటరీగా సోమనారాయణ



జఫర్‌గడ్, మార్చి20, అక్షరంన్యూస్ : జనగామ జిల్లా జఫర్‌గడ్ మండల కేంద్రంలోని వడ్డే గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడాల సోమ నారాయణకి జనగామ జిల్లా కాంగ్రెస్ సేవ దాల్ జనరల్ సెక్రటరీగా నియమితులైనట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవ దాల్ లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.అదే విధంగా కాంగ్రెస్ సేవ దాల్ అనే కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రారంభం చేయటం జరిగిందన్నారు. నాపై నమ్మకంతో నాకు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవ దాల్ జనరల్ సెక్రటరీగా అవకాశం కల్పించిన జిల్లా సేవ దాల్ ప్రసిడెంట్ పి. ప్రభాకర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు దుర్మరణం



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 20 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మున్సిపల్ రంగంపల్లి సమీపంలో ఓ పాత బడిన ఇళ్ళు తొలగించే సమయంలో ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ కు గురై ఓ యువకుడు బుధవారం మృత్యువాత పడ్డాడు. పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ కు చెందిన ఒళ్ళపు ఉపేందర్ (23) రంగంపల్లి లని ఓ పాత ఇల్లు తొలగించే పనికి వెళ్లి విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. ఉపేందర్ విద్యుత్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు ఈ మేరకు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఎన్‌టిపిసిలో బిబిజి ఇన్ఫ్రా డెవలప్మెంట్ ను ఓపెన్ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ మార్చ్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి కృష్ణ నగర్ లో. బుధవారం భరత్ గౌడ్ ఆధ్వర్యంలో బి బి జి ఇన్ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ప్రారంభించారు. ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ని శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్స్ కొరిపాక సుజాత వెంకటరెడ్డి పగడపల్లి రమేష్ నరసింహారెడ్డి నరసింహారెడ్డి సాగర్ రెడ్డి అసిఫ్ బాషా సాంబయ్య గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## రిలయన్స్ స్మార్ట్‌లో హమాలీలకు జీవనభృతి కల్పించాలి

**- రిలయెన్స్ స్మార్ట్ ఎదురుగా ఎదురుగా హమాలిలు చేపట్టిన నిరసన కు మద్దతు తెలిపిన డీసీఎంఎస్ చైర్మన్: కొత్వాల**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.20/ అక్షరం న్యూస్:** పాల్వంచలోని రిలయెన్స్ స్మార్ట్ లో హమాలీలకు జీవనభృతి కల్పించాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హమాలీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐ టీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లోని రిలయెన్స్ స్మార్ట్ ఎదురుగా ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో కొత్వాల పాల్గొని, వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ హమాలీల ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తుందన్నారు. హమాలీల కుటుంబాలకు ఆదుకునేలా చర్యలు చేపడతామని కొత్వాల అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జె రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి. అప్పారావు, దొడ్డా రవికుమార్, కె. సత్య, పి. తులసీరామ్, ఎస్.కె. నిరంజన్, ఈ. రాములు, వి. వాణి, బి. కాంతి, వర్తక సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారా చిరంజీవి, వజ్జల రాము, ఉండేటి శాంతివర్ధన్, హమాలీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్‌ను సన్మానించిన మున్నూరుకాపు సంగం నాయకులు..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్):** రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న అంగన్వాడీ టీచర్ ముదిగొండ అరుణకుమారి ని బుధవారం మున్నూరుకాపు నాయకులు సన్మానించారు.. అరుణ కుమారి గత ఇరవై ఏండ్లుగా ఏనుకూర్ పట్టణంలో అంగన్వాడీ టీచర్ గా పిల్లలకు మంచి పౌష్టికాహారం తోపాటు పిల్లల ఆరోగ్యం విద్య పట్ల శ్రద్ధవహించి పనిచేస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం చే రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు.. మున్ముందు కూడా ఇలాగే వృత్తి ధర్మాన్ని పాటిస్తూ మరెన్నో అవార్డులు పొందాలని మున్నూరుకాపు సంగం నాయకులు గ్రామస్తులు ఆమెను అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంగం మండల అధ్యక్షుడు పిన్ని వెంకట నారాయణ గౌరవాధ్యక్షుడు ఆవుల నర్సయ్య ఉపాధ్యక్షుడు కోవూరు నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి పాశం శ్రీనివాసరావు సంగం నాయకులు పిన్ని వెంకటేశ్వరరావు ముదిగొండ నాగేశ్వరరావు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ జాతి గర్వించే పేరు ఈటల రాజేందర్

**- అన్నా అని పిలిస్తే ఆదుకునే చేతులు సల్లంగుండాలి.... కందుల సంధ్యారాణి**



**జ్యోతి నగర్ మార్చి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస:** తెలంగాణ జాతి గర్వించే పేరు ఈటల రాజేందర్ అని కొనియాడారు బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణి. బుధవారం ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలలో సంధ్యారాణి పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో పోరాట శక్తి, ఉద్యమ స్ఫూర్తిగా నిలుస్తున్న ఈటెల రాజేందర్ విశిష్ట ప్రత్యేకత కలిగిన నాయకులు అని అభివర్ణించారు. అన్నా అని పిలిస్తే ఆదుకునే చేతులు సల్లంగుండాలి అని అన్నారు. ప్రజల మధ్య జన్మదిన వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకోవాలి అని అయోధ్య రామయ్య ఆశీస్సులు ఈటలన్నపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. తనకోసం కాకుండా తన ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్న ఈటల రాజేందరన్న ప్రతి తెలంగాణ పౌరుడి హృదయ స్పందన అని అన్నారు.

## మున్నూరుకాపు సంఘం కమలాపురం గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

**- ఎస్సై బి నరేష్**



**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/ మార్చి 20(అక్షరం న్యూస్):** తెలకపల్లి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని పెద్ద చెరువు వెనక కంపచెట్లలో గుర్తుతెలియని వ్యక్తి( దాదాపు 45 సంవత్సరాల వయసుగల)మృతి చెందినట్లు బుధవారం స్థానికులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి చూడగా మృతదేహం 3 రోజుల క్రితం మరణించినట్లు తెలుస్తుందని మృతదేహం కుళ్ళిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. పూర్తి సమాచారం కోసం ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు ఎవరైనా గుర్తిస్తే ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు8712657715 ఎస్సై తెలకపల్లి,8812657711 సిఐ నాగర్ కర్నూల్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# పండితాపురం జాతరలో మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరావు





**ఖమ్మం/ తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్):** పండితాపురం లో జరుగుతున్న జాతర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి, కామేపల్లి ఎస్సై ప్రవీణ్ రెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుపోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపుడి విఠల్ రావు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారికి కొమ్మి నేపల్లి కొండాయిగూడెం పండితాపురం భక్త బృందం ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి సత్కరించారు కళ్యాణ మహోత్సవం సందర్భంగా జరుగు జాతర కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. ఈరోజు అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరగనున్న సందర్భంగా జాతరలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ అడ్వకేట్ బోడెపుడి విఠల్ రావు తన సొంత ఖర్చులతో, వితరణతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాలంటీర్లుగా పనిచేసి ప్రశాంతంగా జరిపారు. ఈ దైవ సన్నిధిలో ఎలాంటి గొడవలు కాకుండా ప్రశాంతంగా స్వామి వారి కళ్యాణం జరుపుకోవాలని, ఏసిపి తిరుపతిరెడ్డి సూచించారు . దగ్గరుండి మల్లి బాబు యాదవ్ పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ, తోటకూరి భద్రయ్య చల్ల మల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, అంబడిపూడి వెంకటేశ్వర్లు,దొడ్ల వేణు, తొండల ముత్తయ్య బండి లక్ష్మీ నర్సు, బండి ఉపేందర్, మేకల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ పరిధిలో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**- పోలీస్ కమిషనర్**



**ఖమ్మం/తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్):** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ పోలీసు కవాతు నిర్వహిస్తున్నామని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తెలిపారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెంట్రల్ పోలీస్ ఫోర్స్, పారామిలటరీ బలగాలు,స్థానిక పోలీసు సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ పోలీసు కవాతును నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ...శాంతి భద్రతలకు భంగం కలగకుండా పార్లమెంటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ పోలీసు కవాతును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పెర్కొన్నారు. పోలీస్ స్టేషన్ వారిగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేస్తామని తెలిపారు. అక్రమ మధ్యం,నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు జిల్లా సరిహద్దులో చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టనునట్లు తెలిపారు. లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఖమ్మం నగరంతో పాటు వైరా ,సత్తుపల్లి ,మధిర ,ఖమ్మం రూరల్ పోలీసుల ఆద్వర్యంలో వివిధ ప్రాంతాలలోని సెంట్రల్ పోలీస్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ నూతన పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు , బ్లూకోల్ట్ బృందాలు భాద్యతయుతమైన విధులు నిర్వరిస్తున్నారని పెర్కొన్నారు.

# పదేళ్లు దాటిన చిన్నారులకు ఉచితంగా జీరో అకౌంట్ ఓపెన్ చేసుకోవాలి..






**- తల్లాడ సీఎస్పీ నిర్వాహకురాలు నిర్మల**

**ఖమ్మం/ తల్లాడ మార్చి 20 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలో పదేళ్లు దాటిన చిన్నారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచితంగా జీరో అకౌంట్ అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కస్టమర్ సర్వీస్ పాయింట్ నిర్వాహకురాలు సంఘసాని నిర్మల తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ అకౌంట్ కోసం పిల్లల ఆధార్ కార్డు, తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డు, స్టడీ కండక్ట్ జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు అందజేయాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన వారికి కూడా జీరో అకౌంట్ ఇస్తున్నామని, వారు కూడా ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తెచ్చుకోవాలని వివరించారు. వీటితోపాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లు చేస్తున్నామని తెలిపారు. సురక్ష బీమాకు 20 రూపాయలు, జీవనజ్యోతికి 436 రూపాయలు చెల్లిస్తే వారికి రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అదేవిధంగా సంవత్సరానికి 1000 కట్టుకుంటే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే మరో 20 లక్షలు వచ్చే అవకాశం ఉందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 20 /అక్షరం న్యూస్ :** నాయుడుపేట యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలేరు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. నాయుడుపేట మైదానంలో జరుగుతున్న ఈ పోటీలను నాయుడుపేట యూత్ బాధ్యులు సాయి ఏసు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాం లో గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ వెలికితీయడం జరుగుతోందని హామీ ఇచ్చారు. ఇందుకోసం మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మూర్తి కొప్పుల చంద్రశేఖర్ నాయక్, వెంకట్ రెడ్డి మద్ది కిశోర్ రెడ్డి అజ్మీరా అశోక్ నాయక్ అజ్మీరా కిశోర్ నాయక్ ఏనుగు వెంకట్ రెడ్డి తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి మద్ది వీరా రెడ్డి ముత్యం కృష్ణారావు తోట వీరభద్రం గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.